ప్రజాశక్తి
బుధవారం 09 నవంబర్ 2022
5
కర్నూలు





కెవిఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ

అదే స్థి(గ)తి

- వసతులుండవు..లబ్ధిదారులు వెళ్లలేరు
- నివాసానికీ అననుకూల వాతావరణం
- నిరుపయోగంగా టిడ్కో గృహాలు



ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వాలని టిడ్కో ఇళ్లు ఇచ్చినా వాటి పరిస్థితి మారడం లేదు. టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కరువయ్యాయి. నివాసానికి అనానుకూల వాతావరణం ఉండటంతో లబ్ధిదారులు వాటిలో ఉండేందుకు ఆసక్తి చూపడం లేదు...

పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న ఉద్దేశంతో టిడిపి ప్రభుత్వంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో టిడ్కో గృహాల పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. తరువాత ప్రభుత్వం మారడంతో అవి అలానే ఉండిపోయాయి. వైసిపి ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాలు కూడా ఆర్భాటంగా నిర్వహించింది. ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలు పెట్టింది. కర్నూలు జిల్లా పరిధిలో కర్నూలు నగరంలోని జగన్నాథగట్టుతో పాటు ఆదోని, ఎమ్మిగనూరులో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కర్నూలు నగరంలోని జగన్నాథగట్టు వద్ద 10వేల గృహాల నిర్మాణం చేపట్టారు. ఆ టిడ్కో ఇళ్లను జగనన్న నగర్‌గా నామకరణం చేసి మున్సిపల్, ఆర్థిక, కార్మిక శాఖ మంత్రులు సోమవారం ప్రారంభించారు. కర్నూలులో నిర్మించనున్న 10వేల ఇళ్లలో 300 చదరపు అడుగులకు సంబంధించి 3,888 ఇళ్లు, 365 చదరపు అడుగులకు సంబంధించి 19,04 ఇళ్లు, 430 చదరపు అడుగులకు సంబంధించి 4,208 ఇళ్లు నిర్మించనున్నారు. అధికారిక లెక్కల ప్రకారం వాటిలో 4,500 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయి. వాటిని లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని మంత్రులు చేపట్టారు. లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇళ్లలోనూ సగానికి పైగా వాటిలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదు. ఫ్యాన్లు, లైట్లు వంటి పనులు ఇంకా పూర్తి కాలేదు. చాలా వాటికి కిటికీల అద్దాలు పగిలిపోయి దర్శనమిస్తున్నాయి. ఆదోనిలోని సిరిగుప్ప రోడ్డులో 4704 గృహాలను నిర్మించారు. కొన్నింటిలో ఫ్లోరింగ్, మరికొన్నింటిలో పెయింటింగ్, ఇంకా కొన్ని వాటిలో లైట్లు లేవు. 2వ విడతలో మంజూరైన 3500 ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిన తరువాత ప్రభుత్వం మారడంతో ఆ గృహాలను పూర్తిగా రద్దు చేశారు. టిడ్కో గృహ సముదాయాల పరిసరాల్లో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయలేదు. నీటి సౌకర్యం కూడా కల్పించలేదు. ఎమ్మిగనూరులో శివన్న నగర్‌లో 2240, మైనార్టీ కాలనీలో 1024 ఇళ్లను ఇప్పటి వరకూ పూర్తి చేశారు. రెండో విడతలో మంజూరైన ఇళ్లు పునాదులకు పరిమితం కాగా మూడో విడతలో మంజూరైన1796 ఇళ్ల నిర్మాణం అసలు ప్రారంభమే కాలేదు. మైనార్టీ కాలనీలో నీటి కోసం నిర్మిస్తున్న ఓవర్ హెడ్ ట్యాంక్ అసంపూర్తిగా ఉంది. గృహాల మధ్య ముళ్ల కంపలు ఏపుగా పెరిగాయి. సిసి రహదారులు పగుళ్లు ఇచ్చి కుంగిపోయాయి. ఇలా టిడ్కో గృహాలు నివాసానికి అనుకూలంగా లేకపోవడంతో లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండేందుకు ఆసక్తి చూపడం లేదు.

అద్దె ఇళ్లే దిక్కు..

ప్రభుత్వం టిడ్కో గృహాల పేరుతో ఇళ్లను కేటాయించినా వాటిలో మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు వెళ్లకపోవడంతో అద్దె ఇళ్లే దిక్కవుతున్నాయి. నెలకు రూ.4 నుంచి రూ.5 వేల ఇంటి అద్దె కట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మరో వైపు టిడ్కో గృహాలకు బ్యాంకులు ఇచ్చిన రుణాలను కూడా కొందరు లబ్ధిదారుల నుంచి వసూలు చేస్తుండటంతో ఆయా లబ్ధిదారులకు భారం రెట్టింపవుతోంది.

కెవిఆర్‌లో స్థల వివాదం

- అవసరమైతే నిరాహార దీక్ష చేస్తాం
- ఎంపీ సంజీవ్ కుమార్
- హైకోర్టు ఉత్తర్వులు అమలు కాకపోవడంపై ఆగ్రహం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

కెవిఆర్ మహిళా జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మధ్య స్థల వివాదం చోటు చేసుకుంది. జూనియర్ కళాశాల రెండెకరాలకు సంబంధించి హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అమలు చేయకపోవడం పట్ల కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కెవిఆర్ మహిళా జూనియర్ కళాశాలలో చేపడుతున్న నాడు-నేడు పనులను ఎంపీ సంజీవ్ కుమార్ పరిశీలించారు. అనంతరం స్థల వివాదంపై మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లాలప్ప, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా శాంతి, రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.చెన్నయ్య, షంషుద్దీన్, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. కళాశాలకు దాదాపు 13 ఎకరాల భూమి ఉందని, అందులో జూనియర్ కళాశాలకు రెండెకరాలు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని ఎంపీ పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అనుసరిస్తూ కలెక్టర్ కెవిఆర్ మహిళా జూనియర్ కళాశాలకు రెండెకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. కళాశాల పరిధిలో ఉన్న 14 గదులు జూనియర్ కళాశాలకు ఇవ్వాలని ఉత్తర్వులు ఇచ్చినా అమలు చేయడం లేదని ఎంపీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌పై అసహనం వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాలకు స్థలాన్ని కేటాయించాలని, లేకపోతే కళాశాల ఎదుట నిరాహార దీక్ష చేస్తానని పేర్కొన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ... తమకు కళాశాల విద్య కమిషనర్, క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని ఎంపీకి సమాధానం ఇచ్చారు. కళాశాలలో 14 తరగతి గదులను ఇస్తే అందులో ల్యాబ్‌లు కూడా ఉన్నాయని ఎంపీ దృష్టికి తెచ్చారు. ఎంపీ జోక్యం చేసుకుని... అవసరమైతే ఎంపీ నిధుల ద్వారా కళాశాలకు అవసరమైన నిధులను కూడా కేటాయిస్తానన్నారు. కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎడ్యుకేషన్, క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఇరు కళాశాలలు సామరస్య వాతావరణంలో సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. రెండెకరాల స్థలంతో పాటు తరగతి గదులను కూడా ఇవ్వాలని ప్రిన్సిపల్‌ను కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ... హైకోర్టు ఉత్తర్వుల తప్పకుండా అమలు చేస్తానని పేర్కొన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లాలప్ప మాట్లాడుతూ... హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మాత్రమే కళాశాలకు స్థలాన్ని ఇవ్వాలని కోరారు. బాలికల కోసం ఉన్న జూనియర్ కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రెండు కళాశాలలో అభివృద్ధికి కషి చేస్తామన్నారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ... కెవిఆర్ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జూనియర్ కళాశాలలో ఒకప్పుడు 2500 మంది విద్యార్థులు విద్యనభ్యసించే వారన్నారు. ఇప్పుడు సరైన వసతులు లేకపోవడంతో కళాశాలలో అడ్మిషన్లు కూడా తగ్గాయన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం తప్పనిసరిగా జూనియర్ కళాశాలకు స్థలాన్ని ఇస్తే ఇక్కడ నాడు-నేడు కింద పనులను చేపడతామన్నారు. డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులను చేపట్టినా సహకారాలు అందిస్తానన్నారు.

పోరాట ఫలితమే సమస్యలు పరిష్కారం

- అంగన్వాడీలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి
- 25, 26న గుంటూరులో రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి
- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ

ప్రజాశక్తి - ఆదోని

దశాబ్ద కాలంగా చేసిన పోరాట ఫలితంగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యాయని, అదే తరహాలోనే పోరాటం కొనసాగించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదోని పట్టణంలోని భావసార ఫంక్షన్ హాలులో యూనియన్ జిల్లా 9వ మహాసభ నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటమ్మ అధ్యక్షత వహించారు. సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, సిఐటియు నాయకులు నిర్మలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని, సంస్థను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. 143 సర్క్యులర్ జారీచేసి రాష్ట్రవ్యాప్తంగా 16 అంగన్వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలో విలీనం చేసే దిశగా ప్రయత్నించారని, పోరాటాల ఫలితంగానే ఆపేశారని చెప్పారు. గ్రేడ్-2 సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి వయస్సు 45 ఉండేదని, ఉమ్మడి పోరాట ఫలితంగానే మరో ఐదేళ్లు పెంచారని తెలిపారు. 8 ఏళ్లుగా అంగన్వాడీలకు సూపర్‌వైజర్ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి సూపర్‌వైజర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. టెస్టు ముగిసిన తక్షణమే 'కీ' విడుదల చేయాల్సి ఉండగా గోప్యంగా ఉంచడం వల్ల అనుమానాలకు తావిస్తోందన్నారు. మెరిట్ ఆధారంగానే పోస్టులు భర్తీ చేయాలని కోర్టులో కేసు ఉందనే నేపంతో జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఈ తరహాలోనే ఇన్‌ఛార్జీ సూపర్‌వైజర్ల ప్రక్రియను కొనసాగించడం తగదన్నారు. కోర్టు కేసును క్లియరెన్స్ చేసి వెంటనే నియామకం చేపట్టాలన్నారు. హెల్పర్లకు పదోన్నతి సౌకర్యం, మినీ వర్కర్లకు మెయిన్ సెంటర్లలో విధులు నిర్వర్తించే విధంగా అవకాశాలు అందుబాటులోకి తెచ్చిన ఘనత యూనియన్‌కు తక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కంటే అంగన్వాడీలకు జీతాలు అధికంగా ఇస్తామని చెప్పి ఇంతవరకు పెంచలేదన్నారు. 2021 జూన్‌లో అక్కడి ప్రభుత్వం అంగన్వాడీలకు 30 శాతం పిఆర్‌సి ఇచ్చిందని గుర్తు చేశారు. ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని 2022 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అమలు చేయడం లేదన్నారు. వర్కర్లు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం లేదని తెలిపారు. అంగన్వాడీలకు బీమా సౌకర్యం కల్పించి, రిటైర్డ్ సమయంలో రూ.5 లక్షల నగదు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అని చెబుతున్నా మూడు నెలలుగా అంగన్వాడీ కేంద్రాలకు కొన్ని ప్రాంతాల్లో కందిపప్పు ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. గ్యాస్ ధర రోజురోజుకు పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం పిల్లోడికి 50 పైసలు ఇస్తోందన్నారు. 5 గ్రాముల వంట నూనెతో మూడుసార్లు వేపుడు, రైస్, కూరలు ఎలా వడ్డించాలో వారే చెప్పాలని కోరారు. మెనూ చార్జీలు పెంచి నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టోర్ రైస్‌తో సంపూర్ణ పోషణ ఎలా లభిస్తుందని ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రాలకు సన్న బియ్యం సరఫరా చేయాలన్నారు. 2017 నుంచి అంగన్వాడీలకు టిఏ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమావేశాల పేరుతో డబ్బులు ఖర్చు చేసి వస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ కోసం ప్రభుత్వం కేటాయించిన రూ.20,265 కోట్లు సరిపోవడం లేదన్నారు. ప్రస్తుతం మెనూ చార్జీలు పెంచి బడ్జెట్ చేయాలన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈనెల 25, 26న గుంటూరులో జరిగే రాష్ట్ర మహాసభలకు అంగన్వాడీలు భారీ ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. నాయకులు శోభ, వెంకటమ్మ, పద్మ, సరోజమ్మ, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన, గోపాల్, సీనియర్ నాయకులు రామాంజనేయులు, మహానంద రెడ్డి, నాయకులు లక్ష్మణ్, వెంకటేష్, నాగరాజు, శ్రీనివాసులు, గౌస్ ఉన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామసుబ్బమ్మ

ముగిసిన ఓటరు నమోదు

- పట్టభద్రుల స్థానానికి67, 672 దరఖాస్తులు
- ఉపాధ్యాయ స్థానానికి6596 దరఖాస్తులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ పశ్చిమ పట్టభద్రులు , ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి ఓటర్ నమోదు గడువు ముగిసింది. శాసనమండలి పట్టభద్రుల స్థానానికి దాదాపుగా 67,672 దరఖాస్తులు , ఉపాధ్యాయ శాసనమండలి స్థానానికి 6596 దరఖాస్తులు వచ్చాయి. వచ్చే వ్యాధి మార్చిలో పట్టభద్రులు , ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరుగా నమోదు కావాల్సి ఉంటుంది. సోమవారం నాటికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ నమోదు ప్రక్రియను చేపట్టింది. ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ ద్వారా ఓటర్ నమోదు దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటివరకు వచ్చినటువంటి దరఖాస్తులను నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారులు బిఎల్‌ఓ లకు అందజేశారు. ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను బిఎఒలు తీసుకెళ్లి పరిశీలన చేసే ప్రక్రియను చేపడుతున్నారు. డిసెంబర్ మొదటి వారంలో ఓటర్ నమోదులో వచ్చిన దరఖాస్తులను ఓటర్ జాబితాను ప్రకటించనున్నారు. త్వరగా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. బోగస్ వాటర్లను నమోదు చేయకుండా అర్హులైన వారిని మాత్రమే ఓటర్లుగా చేర్చాలని రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల స్థానానికి
ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులు: 66,439
ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులు: 1233
మొత్తం దరఖాస్తులు: 67,672
ఉపాధ్యాయ మండలి స్థానానికి
ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులు: 6566
ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులు: 30
మొత్తం దరఖాస్తు..6596



మద్దికెరలో జగనన్న కాలనీలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

జగనన్న కాలనీలో లేఅవుట్లను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - మద్దికెర: మండల కేంద్రమైన మద్దికెరలో మంగళవారం జగనన్న కాలనీలో ఇంటి లేఅవుట్లను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు పరిశీలించారు. అనంతరం కస్తూర్బా బాలికల పాఠశాలలో నాడు-నేడు పనులను, మధ్యాహ్న భోజనం పరిశీలించి, విద్యార్థులను వివిధ సమస్యలను అడిగి తెలుసుకుని వారితో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నాడు - నేడు పనులలో నాణ్యత లోపించినా, విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, ఎంపిపి అనిత యాదవ్, సర్పంచి బండారి సుహాసిని, అధికారులు పత్తికొండ డివిజన్ ఆర్‌డిఒ మోహన్‌దాస్, ఎంపిడిఒ నర్సింహమూర్తి, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఎఆర్‌హెడ్ కానిస్టేబుల్ షరీఫ్‌కు నివాళులు

ప్రజాశక్తి - కర్నూలు క్రైం

కర్నూలు కలెక్టరేట్ వద్ద గార్డుగా పోలీసు విధి నిర్వహణలో ఉంటూ సోమవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్ఎండి.షరీఫ్ మృతదేహానికి కర్నూలు జిల్లా పోలీసులు నివాళులు అర్పించారు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. ఆయన 1983 బ్యాచ్‌కు చెందిన ఆయనకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జిల్లా ఎస్‌పి సిద్దార్థ్ కౌశల్ ఉత్తర్వుల మేరకు పోలీసు సంక్షేమ నిధి నుండి దహన సంస్కారాల నిమిత్తం రూ. 25 వేలు, ఐడిఆర్‌ఎఫ్ కింద రూ.1లక్ష చెక్కును మృతుని భార్య షేక్ మహమ్మద్ ఫరీదాబీకి కర్నూలు, ఇందిరా గాంధీ నగర్లోని వారి స్వగృహానికి వెళ్లి పోలీసు అధికారులు అందజేశారు. పోలీసు లాంఛనాలతో కర్నూలు రోజా దర్గా దగ్గర అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ ,ఆర్ ఐలు రవి కుమార్, సురేంద్రారెడ్డి , ఆర్ ఎస్ఐ మాదప్ప, ఎఆర్ఎస్ఐ రఘు రాముడు పోలీసు సంఘం అధ్యక్షులు నాగరాజు , ఎఆర్ పోలీసు సిబ్బంది ఉన్నారు.



ఎఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి లక్ష చెక్కును అందజేస్తున్న పోలీసులు అధికారులు

ప్రజలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులు చేపట్టండి

డ్వామా పిడి అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-వెల్దుర్తి : గ్రామాలలో ప్రజలు వలసలు వెళ్ళకుండా, వారి గ్రామాలలోనే ఉపాధి పనులను కల్పించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పథక సంచాలకులు అమర్‌నాథ్‌రెడ్డి ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సూదేపల్లె, గుంటుపల్లె గ్రామాలలో (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) హార్టికల్చర్ ప్రోగ్రాం కింద చేపట్టిన పండ్ల తోటల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు సక్రమంగా అందు తున్నాయా లేదా అని అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎపిఒ రాజు నాయక్ , ఇసి రాజశేఖర్ , టెక్నికల్ అసిస్టెంట్ మాణిక్యం , ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



పత్తిపంటను పరిశీలిస్తున్న ఎపి రైతు సంఘం నాయకులు

10న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

ఎపిరైతు సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

నకిలీపత్తివిత్తనాలతో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఓర్వకల్లు తిప్పాయపల్లె, శకునాల, బ్రాహ్మణపల్లెలో నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయిన పత్తి పొలాలను రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బి.నాగన్న రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, ఎపి రైతు సంఘం మండల అధ్యక్షులు బి చంద్రబాబు నాయుడు రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి ఎస్.మధుసూదన్, నాయకులు మాసుం బాష, సలాం భాషలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నకిలీ పత్తి విత్తనాలను ప్రైవేటు కంపెనీలు యథేచ్ఛగా రైతులకు అమ్మి కోట్ల రూపాయల కొల్లగొడుతున్నారని, రైతులు మాత్రం పత్తి పంట వేసి అప్పులు చేసి దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఓర్వకల్లు మండలంలోనే ఓర్వకల్లు, నన్నూరు, ముస్టిపల్లె, గుట్టపాడు, కొంతలపాడు, హుసేనాపురం, కనపడకల, తిప్పాయపల్లె, శకునాల బ్రాహ్మణపల్లి గ్రామాలలో పదివేల ఎకరాల పత్తి పంటలను సాగు చేశారన్నారు. ఈనెల 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఉంటుందని, నష్టపోయిన రైతులందరూ పెద్ద ఎత్తున ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

వేలూరుకు రెండు కొత్త సర్వీసులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నుండి వేలూరుకు రెండు ఎపిఎస్ఆర్‌టిసి కర్నూలు 2 డిపో నుండి కొత్త సర్వీస్‌లను బుధవారం నుండి నడుస్తున్నట్లు 2 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు నుండి నంద్యాల, ఆళ్లగడ్డ, కడప ,రాయచోటి, పీలేరు, చిత్తూరు మీదుగా వేలూరు కు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు నుండి రాత్రి 9-15 నిమిషాలకు బయలుదేరి ఉదయం 6:30 గంటలకు వేలూరు చేరుతుందన్నారు. తిరిగి వేలూరులో ఉదయం తొమ్మిది గంటలకు బయలుదేరి కర్నూలుకు సాయంత్రంగ 6.20 నిమిషాలకు చేరుతుందన్నారు. రెండో సర్వీసు కర్నూలు నుండి ఉదయం 8:30 గంటలకు బయలుదేరి సాయంత్రం 6 గంటలకు వేలూరు చేరుతుందన్నారు. వేలూరులో సాయంత్రం 7:15 గంటలకు బయలుదేరి ఉదయం 4:45 గంటలకు కర్నూలుకు చేరుతుందన్నారు. చార్జీ పెద్దలకు రూ.750, పిల్లలకు రూ.420 ఉంటుందని తెలిపారు. ఈ సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం కూడా కలగని ఆయన తెలిపారు.

జిజిహెచ్‌లో అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



మాట్లాడుతున్న నరేంద్రనాథ్‌రెడ్డి

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రేడియాలజీ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డిఎంఇ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలో ఒకప్పుడు ఎక్స్‌రే , స్కానింగ్ కోసం మరుసటి రోజు రిపోర్టులు వచ్చేవనీ, అలాంటి పరిస్థితికి ఇప్పుడు స్వస్తి పలికామన్నారు. పేషంట్లకు ఇబ్బంది కలగకుండా ఎక్సరే , స్కానింగ్ తీసిన ఒక వన్ అవర్ వ్యవధిలోనే ఫిలిమ్స్, రిపోర్ట్స్ అందజేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా పేషెంట్లకు సత్వర ట్రీట్మెంట్ అందనున్నట్లు తెలిపారు. రేడియాలజీ విభాగానికి అత్యాధునిక టెక్నాలజీ యంత్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎంఇ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, రేడియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాధారాణి, అసిస్టెంట్స్ వైద్యులు, రేడియాలజీ టెక్నీషియన్స్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయంకోసం సమరశీల పోరాటం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

అణిచివేయబడ్డ తరగతుల భావితరాల భవిష్యత్తు కోసం సామాజిక ఉద్యమాల న్యాయం కోసం సమరశీల పోరాటాలు నిర్వహిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు అన్నారు. మంగళవారం కర్నూలు కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్‌లో కర్నూలు న్యూ సిటీ కెవిపిఎస్ 2వ మహాసభ కెవిపిఎస్ నగర అధ్యక్షులు రెడ్డివారి నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఎండి.ఆనంద్ బాబు మాట్లాడుతూ ఏ వైపు వెతికి చూసినా ఏముంది గర్వ కారణం పల్లెటూళ్లే కాదు పట్టణాలైనా సరే నీ వాడలు మురికి కూపాలే అన్న చందంగా మన పేటలు మనకు దర్శనమిస్తాయన్నారు. రైల్వే స్టేషన్ దగ్గరలో కెసి కెనాల్ పక్కన ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ నగర్ అభివృద్ధి అనే మాట వింటేనే పక్కున నవ్వే విధంగా ఉంటుందన్నారు. ఇప్పటికీ వీకర్ సెక్షన్ కాలనీలో ఉండే సామాజిక తరగతులు స్మశాన స్థలం కూడా లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇక ఉపాధి మాట లెక్కేలేదన్నారు. బతకడం కోసం ఇప్పటికే సాంప్రదాయం పేరుతో మా నెత్తులపై రుద్ది మారక్తాన్ని జుర్రుకున్న లెట్రిన్లు కడగడం, రోడ్లు ఊడ్చడం, మురుగు కాలువలు శుభ్రం చేయడం లాంటి పనులనే బతకడం కోసం తిరిగి వృత్తులుగా ఎంచుకుంటున్నామన్నారు. 20 ఏళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న మన తోటి కుటుంబ సభ్యులు జీతాలు రాక ఒకవైపు యాజమాన్యపు వేధింపులతో మరోవైపు నలిగిపోతున్నారన్నారు. నవంబర్ 28న వేలాదిమందిని సమీకరించి కర్నూలు నగరంలో మన సత్తా చాటాలన్నారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా నాయకులు ఆర్.పెద్దబాబు, చిన్న రోషన్న, భాస్కర్, సుదర్శన్ పాల్గొని మాట్లాడారు.



నగరమహాసభలో మాట్లాడుతున్న ఎండి.ఆనంద్‌బాబు

నూతన కార్యవర్గం ఎన్నిక

కర్నూలు న్యూ సిటీ కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులుగా ఆర్. నరసింహులు, నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా యేసు, భాస్కర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్.చిన్న, రోషన్న, వెంకటస్వామి, టి. లక్ష్మీనారాయణ, ఎ. సుదర్శన్, సహాయ కార్యదర్శులుగా ఆర్ . పెద్దబాబు, చిన్న ఆనంద్, జమ్మన్న, పి. బాబురావు, శశికుమార్ కమిటీ సభ్యులుగా శేఖర్, శాంతమ్మ, ఆర్.మదిలేటి, జి.ఆంజనేయులు, వై. నల్లన్న, శ్రీనివాసులు, రామాంజనేయులు, సామేల్, ప్రసాద్, దేవరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

24 గంటల ఆసుపత్రిని డిఎంహెచ్ఓ తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని సి.బెళగల్‌లో 24 గంటల ఆసుపత్రిని డిఎమ్‌హెచ్ఒ రామగిడ్డయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వైద్యులు సునీత సమక్షంలో సిబ్బంది హాజరు రికార్డులను, రోగుల గదులను పరిశీలించారు. వైద్య సేవలను మెరుగుపర చాలని, వేళలు పాటించి ప్రజాధరణ పొందాలని పేర్కొన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిని ఎంచుకున్నందుకు దానికి తగిన న్యాయం చేయాలన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ రామగిడ్డయ్య

ఆస్పత్రిలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని మంగళవారం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మొదట వైద్యాధికారులతో పరికరాలు, టాబ్‌లెట్స్, శానిటైజేషన్, వివిధ రికార్డులను పరిశీలించి సమీక్షించారు.


వివరాలు తెలుసుకుంటున్న సబ్ కలెక్టర్

అనంతరం వివిధ కారణాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి సమయానికి వైద్యం అందిస్తున్నారా లేదా, టాబ్‌లెట్స్, చికిత్స ఎలా ఉంది, సమయానికి అందిస్తున్నారా లేదా అని సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ లింగన్న, డాక్టర్ ఆది నాగేష్ ఉన్నారు.

పని భారం తగ్గించాలి : యుఇఇయు

ప్రజాశక్తి - ఆదోని

విద్యుత్ శాఖలో కిందిస్థాయి ఉద్యోగులు, కార్మికులకు పని భారం తగ్గించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహానంది, మల్లికార్జున కోరారు. మంగళవారం ఆదోని ట్రాన్స్‌కో కార్యాలయంలో


ట్రాన్స్‌కో ఇఇకి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సుధాకర్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు ఎన్నుకున్న డివిజన్ కమిటీ సభ్యులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్షేత్రస్థాయిలో సమయానికి మెటీరియల్ సరఫరా లేకపోవడం వల్ల సకాలంలో మరమ్మతులు, ఇతర పనులు చేయలేకపోతున్నామని తెలిపారు. రోజురోజుకూ పని భారం పెరగడం వల్ల మానసిక ఒత్తిడికి లోనై ఉద్యోగ, కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. అంతకుముందు ఎన్నుకున్న డివిజన్ కమిటీని వెల్లడించారు. గౌరవాధ్యక్షులు పి.ఈరన్న, ఉపాధ్యక్షులు నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేంద్రప్ప, జిల్లా సెక్రటరీ ఎస్.రమేష్ బాబు, డివిజన్ కార్యదర్శి ఎన్.మల్లికార్జున, అధ్యక్షులు బి.మహానంది, గ్రేడ్-2 జెఎల్ఎం డివిజన్ కార్యదర్శి కె.నాగన్న, అధ్యక్షులు నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు వెంకటరమణ, రసూల్ ఉన్నారు.

సిఎం సహాయనిధి మంజూరు

- చెక్కు అందజేసిన జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నియోజకవర్గంలో సిఎం సహాయనిధి కింద రూ.3.90 లక్షల చెక్కులు మంజూరైనట్లు వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు కురువ శ్రీనివాసులు రూ.1.40 లక్షలు, సులీగిరీ లీన పవిత్ర రూ.80 వేల, వేముల సాయినాథ్‌కు రూ.1.70 లక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది సిఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆయన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కలిసి సమస్యను వివరించగా చెక్కులు మంజూరు చేయాలని ఆదేశించారని చెప్పారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, మైనార్టీ నాయకులు రియాజ్ అహ్మద్, కౌన్సిలర్లు వాహీద్, ఇసాక్, షాబుద్దీన్ పాల్గొన్నారు.

సంచార ఆవుల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి

- కమిషనర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సంచార ఆవులు, ఎద్దుల బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని సిపిఎం నాయకులు కోరారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు బి.రాముడు, డి.అబ్దుల్లా మాట్లాడారు. పట్టణంలోని ప్రతి వీధిలోనూ ఆవులు, ఎద్దులు పరిగెడుతూ ప్రజలను కిందపడేసి పొడుస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడేందుకు సంచార ఆవులు, ఎద్దుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకొని ప్రజలను రక్షించాలని కోరారు. అలాగే పశువులకు లంపి స్కిన్ అనే వ్యాధి సోకిందన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం సంచార పశువులను ప్రణాళికబద్ధంగా పశుక్షేత్రానికి తరలించాలని తెలిపారు. సిపిఎం నాయకులు లక్ష్మీ నరసయ్య, యుయు.రమేష్, డి.రవికుమార్, పి.రాజు పాల్గొన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో కర్ణాటక మంత్రి

మంత్రాలయం : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కర్ణాటక రాష్ట్ర పార్లమెంట్ వ్యవహారాలు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద వెంకటేష్ జోష్ని దర్శించుకున్నారు. మంగళవారం దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు ఆయనకు మెమొంటో అందజేశారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు తగిన భద్రత కల్పించారు.

ప్రజా గొంతుకను గెలిపిద్దాం


- ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

ప్రజా సమస్యలపై ప్రజా గొంతుకలుగా ప్రశ్నించే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైనా కోరారు. మంగళవారం జ్యోతిబసు భవన్‌లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడున్నర ఏళ్లుగా విద్యారంగంలో అనేక సమస్యలు, సంక్షోభాలు ఎదురయ్యాయని తెలిపారు. యూనివర్సిటీలకు నిధులు, నియామకాలు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ఇక్కడున్న ఎమ్మెల్సీ అధికార పక్షం కావడం వల్ల సమస్యలను పరిష్కరించే బాధ్యతను అటుంచితే కనీసం సమస్యలను గుర్తించలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ నిరంకుశంగా ప్రవర్తిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుంటే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. ఐదేళ్లుగా రాయలసీమ సమస్యలపై చట్టసభల్లో కనీసం ఒక్కరోజు కూడా మాట్లాడలేదన్నారు. విద్యార్థి, నిరుద్యోగ సమస్యలను చట్టసభల్లో వినిపించని వ్యక్తిని మళ్లీ ఎమ్మెల్సీగా ఎన్నుకోవాలా అని ప్రశ్నించారు. అదే చట్టసభల్లో పిడిఎఫ్ ఎమ్మెల్సీగా గతంలో గేయానంద్ ఉన్నప్పుడు కడప ఉక్కు పరిశ్రమ, ప్రభుత్వాస్పత్రి వైద్యం గురించి, ప్రత్యేక హోదా కోసం, రాయలసీమ హక్కుల కోసం, సాగు నీటి కోసం అనేకమైన పోరాటాలు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల విలీనాన్ని తీసుకొస్తే చట్టసభల్లో పోరాడింది కేవలం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే అని చెప్పారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు పిడిఎఫ్ అభ్యర్థులుగా బరిలో దిగుతున్న పోతుల నాగరాజుకు, కత్తి నరసింహారెడ్డికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ పూర్తిగా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యావంతులు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులు, నిత్యం ప్రజా ఉద్యమాల్లో ఉంటూ ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్న ఉద్యమ అభ్యర్థులైన పోతుల నాగరాజుకు, కత్తి నరసింహారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రవి, మండల నాయకులు జయచంద్ర, ప్రవీణ్, వినోద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్


దర్గాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

కులుమాలలో దస్తగిరయ్య స్వామి ఉరుసు

- హాజరైన మాజీ ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని కులుమాల గ్రామంలో హజరత్ దస్తగిరి స్వామి వారి ఉరుసు మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. దర్గాను అందంగా అలంకరించి, విద్యుద్దీపాలతో ముస్తాబు చేశారు. ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి హాజరయ్యారు. గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. టిడిపి నాయకులు, కులుమాల సర్పంచి బుడ్డన్న, నాయకులు కురువ రాముడు, రామిరెడ్డి, చాంద్ బాషా, కృప, అబ్దుల్లా, నజీర్ సాహెబ్, బేతాళ బడేసా, ఎన్‌వి.రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, చిన్న నేలటూరు నాగన్న పాల్గొన్నారు.

రెవెన్యూలో అవుట్‌సోర్సింగ్‌ను సహించం

- విఆర్ఏ సంఘం జిల్లా అధ్యక్షులు అంజి

ప్రజాశక్తి - ఆదోని

రెవెన్యూ శాఖలో అవుట్‌సోర్సింగ్ విధానం అమలు చేస్తే ఆందోళన చేస్తామని విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు అంజి హెచ్చరించారు. మంగళవారం ఆదోని సుందరయ్య (సిఐటియు) భవనంలో ఆదోని రెవెన్యూ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కౌతాళం నాగరాజు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా నాయకులు వీరన్న, విఆర్ఎల సంఘం జిల్లా అధ్యక్షులు అంజి మాట్లాడారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులుగా ఉన్న కాలంలో విఆర్ఎలకు రూ.10,500 జీతం ఏ మాత్రం సరిపోదని అన్నారని గుర్తు చేశారు. హామీలిచ్చి ముఖ్యమంత్రి అయ్యాక విఆర్ఎలు కోల్పోయిన వారసత్వం, టిఎ, డిఎలు తొలగించారని తెలిపారు. గ్రేడ్-1 విఆర్ఒగా ఉన్న వారిని గ్రేడ్-2 విఆర్ఒ చేశారని, ఒక్కో విఆర్ఏతో టిఎ, డిఎ రికవరీ అని చెప్పి రూ.24 వేలు వసూలు చేస్తున్నారని వాపోయారు. సంక్షేమ పథకాలు అందడం లేదని, రెవెన్యూ శాఖలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిని తీసుకురావడం సమంజసం కాదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక విఆర్ఎలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాగే కొనసాగిస్తే, హక్కులను కాలరాస్తే చంద్రబాబు నాయుడుకు పట్టిన గతే జగన్‌మోహన్ రెడ్డి కూడా పడుతుందని హెచ్చరించారు. విఆర్ఎల సంఘం జిల్లా నాయకులు ప్రహ్లాద, ఆదోని డివిజన్ అధ్యక్షులు రాజు, డివిజన్ కార్యదర్శి నాగరాజు, డివిజన్ నాయకులు రాముడు, సిద్ధి లింగన్న, శివరాజు, మౌలాలి, జయప్ప, మహేష్, రంగన్న, హనుమంతు, వీరేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అంజి

ఆదోని రెవెన్యూ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక : ఆదోని రెవెన్యూ డివిజన్ అధ్యక్షులుగా కోసిగి రాజు, డివిజన్ కార్యదర్శిగా నందవరం శివరాజు, డివిజన్ కోశాధికారిగా హోళగుంద మౌలాలి, డివిజన్ ఉపాధ్యక్షులుగా పెద్దకడబూరు నాగరాజు, ఆదోని రాముడు, హోళగుంద మండలం సిద్ధ లింగన్న, ఆదోని డివిజన్ సహాయ కార్యదర్శులుగా ఆదోని కాశీం, మంత్రాలయం రాజమణి, కౌతాళం నాగరాజు, మరో 15 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.

పెరిగిన పత్తి ధర

ఆదోనిరూరల్ : ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి ధర పెరిగింది. రైతులకు కాస్త ఊరట కలిగించింది. మంగళవారం మార్కెట్‌లో రూ.9499 అత్యధికంగా ధర పలుకగా అత్యల్పంగా రూ.5706 పలికింది. మధ్యస్థ ధర రూ.8529 పలికింది. గత వారం రోజుల నుంచి మంగళవారం ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 1093 లాట్లు మార్కెట్‌కు రాగా 4190 క్వింటాళ్లు మార్కెట్‌లో క్రయవిక్రయాలు జరిగినట్లు తెలిసింది.

'నకిలీ' కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

- ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు

ప్రజాశక్తి - ఆస్పరి

నకిలీ పత్తి విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసిన కంపెనీలపై చర్యలు తీసుకోవాలి ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం ఆస్పరి గ్రామంలో రైతు ఎర్రిస్వామి రెడ్డి పత్తి పొలాన్ని రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖరీఫ్‌లో వర్షాలు పుష్కలంగా కురవడంతో రైతులు పత్తి పంట సాగు చేశారని తెలిపారు. పత్తి పైరు బాగా పెరగడంతో ఈసారి దిగుబడులు అధికంగా వస్తాయని రైతులు సంతోషం పడ్డారని చెప్పారు. ఎకరాకు 5 క్వింటాళ్లలోపే దిగుబడి రావడంతో మోసపోయామని రైతులు గ్రహించారని తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి బి.రామాంజినేయులు, మండల కార్యదర్శి రవి, డివైఎఫ్ఐ మండల నాయకులు మురళీ, వీరేష్, ఈరన్న పాల్గొన్నారు. **చిప్పగిరి** మండలంలోని రామదుర్గం గ్రామంలో నాసిరకం పత్తి విత్తనాలు వేసి నష్టపోయిన రైతులు రాముడు, పోతప్ప, లింగన్నలకు చెందిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు, మండల కార్యదర్శి ఈరన్న మాట్లాడారు. ప్రయివేట్ కంపెనీలు యథేచ్ఛగా నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అమ్మి రూ.కోట్లు కొల్లగొడుతున్నాయని తెలిపారు. రైతులు మాత్రం పత్తి పంట వేసి దివాలా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని గతేడాది ఉన్నతాధికారల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని తెలిపారు. ఈఏడాది కూడా నకిలీ పత్తి విత్తనాలు యథేచ్ఛగా రైతులకు అమ్మారని చెప్పారు. రామదుర్గం గ్రామంలోనే దాదాపు 500 మంది రైతుల నుంచి 1500 ఎకరాల్లో సాగు చేశారన్నారు. జిల్లావ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో రైతులు పత్తి విత్తనాలను నాటి మోసపోయారన్నారు. ఉన్నతాధికారుల జిల్లా వ్యాప్తంగా నకిలీ పత్తి విత్తనాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో కలిసి రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తిమ్మప్ప, చిట్టిబాబు, నాగేంద్ర, లింగన్న పాల్గొన్నారు.


ఆస్పరిలో పంటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

క్రీడాకారులను ప్రోత్సహించేందుకే కబడ్డీ పోటీలు

- మాజీ సర్పంచి మల్లేష్

ఆస్పరి : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకే కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని మాజీ సర్పంచి మల్లేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని జోహరాపురం గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గౌరమ్మ పండగ సందర్భంగా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత చదువుతోపాటు క్రీడలపైనా పట్టు సాధించాలన్నారు. క్రీడల్లో పోటీతత్వంతో పాటు సోదరభావం కలిగి ఉండాలని తెలిపారు. 13 జట్లు కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాయని తెలిపారు. గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి రూ.5 వేలు, రెండో బహుమతి రూ.3 వేలు, మూడో బహుమతి రూ.2 వేలు అందిస్తామని చెప్పారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శులు రవి, సురేంద్ర, నాయకులు సురేంద్ర, ఆనంద్, వీరేష్, నరేంద్ర, ప్రకాష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

ఆదోనిరూరల్ : రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సాంబగల్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. బాలుని బంధువుల వివరాల మేరకు... బైక్‌ను ఆటో ఢీకొనడంతో రామకృష్ణ (17) బాలుడు మృతి చెందగా చంద్ర అనే యువకునికి గాయాలయ్యాయి. క్షతగాత్రుని ఆదోని ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన బాలుడు చిన్నపెండేకల్ వాసిగా గుర్తించామని తాలూకా స్టేషన్ పోలీసులు తెలిపారు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. NO. 271/2022

N.సురేష్ కుమార్. ...వాది

-Vs-

J.మధుసుదన్ రావు తండ్రి J.శ్రీనివాసరావు,
ఇంటి నెం. 41/227 కొత్త పేట, కర్నూలు. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

పై నంబరు దావాలో వాది ప్రతివాది నుండి దావా మొత్తము రూ. 13,50,600/- లు, ఇందుపై న ముందు వడ్డీ కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 1-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 1-12-2022

R.**ఆనంద రావు,**
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P .NO. 64/2021

S.హుస్సేని @ హుస్సేని యాదవ్ @ హుస్సేని యాదవ్. ...అర్జీదారు

-Vs-

C.యల్లాస్వామి వగైరా. ...రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటుకు నోటీసులు

1. C. యల్లాస్వామి తండ్రి జయన్న, వ్యాపారం, R/O ఇంటి నెం. 49-50A-72-A, మద్దూరు నగర్, పాలకొట్టాల కర్నూలు, కర్నూలు జిల్లా.

పై నంబరు I.P లో అర్జీదారు 1వ రెస్పాండెంటును దివాళ అర్జీ నుండి తీసివేయమని మరియు 19-07-2021 వ తేదిన కాబడిన రిజిస్టరు దస్తామేజును రద్దు చేయమని కోరుతూ మరియు అఫీషియల్ రిసీవర్ వేయమని సెక్షన్ 9 మరియు 13 ఇన్‌సాల్వెన్సీ యాక్ట్ ప్రకారం I.P దాఖలు చేసినాడు. ఇందులో 1వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 22-11-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 22-11-2022

C.**లోకేశ్వరయ్య,**
C.**శాంతమూర్తి,**
C. **పవన్ కుమార్**
అర్జీదారు పరం న్యాయవాదులు, కర్నూలు.

ప్రమాదవశాత్తు రోటవేటర్ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కోసిగి రూరల్



ఉల్లి నారా వేయడానికి పొలాన్ని ట్రాక్టర్‌తో రోటవేటర్ వేయిస్తూ ప్రమాదవశాత్తు దాని కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోసిగిలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు... కోసిగిలోని కొండగేని వీధికి చెందిన బోయ వీరేష్ (24) మంగళవారం తన పొలంలో ఉల్లి నారా వేసేందుకు ట్రాక్టర్ రోటవేటర్‌తో అదును చేయిస్తున్నారు. డ్రైవర్ యథావిధిగా రోటవేటర్‌తో అదును చేస్తుండగా బోయ వీరేష్ డ్రైవర్‌కు తెలియకుండా కదులుతున్న రోటవేటర్‌పై ఎక్కేందుకు ప్రయత్నించారు. ప్రమాదవ శాత్తు కాలుజారి పడడంతో రోటవేటర్ లోపల నుజ్జు నుజ్జు అయ్యారు. గమనించిన డ్రైవర్ ట్రాక్టర్‌ను ఆపి చూసే సరికి వీరేష్ మృతి చెందారు.

మగదిక్కు కుటుంబం : కొండగేని నరసయ్య, సామక్క దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఐదేళ్ల క్రితం తండ్రి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందారు. పెద్ద కుమారుడు కోసిగయ్య ఆదోని సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆ సంఘటనలు మరువకముందే చిన్న కుమారుడు వీరేష్ సొంత పొలంలోనే ట్రాక్టర్ రోటవేటర్ కిందపడి మృతి చెందారు. ఈ విషయం తెలియడంతో ఆ కాలనీ వాసులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. ఆ కుటుంబానికి ఉన్న ఒక మగదిక్కు ఇక లేరని తల్లి సమ్మక్క, భార్య చిన్న ఉరుకుందమ్మ (బుజ్జమ్మ) రోదనలు చూసిన పలువురు కంటతడి పెట్టుకున్నారు.

నిరుద్యోగం, డ్రగ్స్ అంతం... డివైఎఫ్ఐ పంతం

- జెండాను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

నిరుద్యోగం, డ్రగ్స్ అంతం.. డివైఎఫ్ఐ పంతమని నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మండిగిరి ఏరియాలో డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు మోహన్ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. పట్టణ అధ్యక్షులు వీరేష్, నాయకులు రామానాయుడు మాట్లాడుతూ... నిరుద్యోగ సమస్యపై డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర, కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. యువతకు ప్రతి నియోజకవర్గంలో ఒక స్టేడియం నిర్మించి అందరికీ ఆటలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మోహన్, జమీర్, రఘు, భీమా, రాఖీ, శివ, నరసప్ప, మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

ఇంటింటికి కుళాయిలో అక్రమ వసూలు

- సర్పంచి చేతివాటంపై చర్యలు తీసుకోండి : వైసిపి

దేవనకొండ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జల జీవన్ మిషన్ కింద మండలంలోని వెలమకూర్ సర్పంచి కుళాయి కనెక్షన్లు మంజూరు చేయడంలో అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు వైసిపి నాయకులు రామచంద్ర, ఆంజనేయులు, గుండు రంగస్వామి తెలిపారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టెండర్ వర్క్ కింద గ్రామానికి జల జీవన్ మిషన్ మంజూరయిందని తెలిపారు. ఒక్కో కుళాయి కనెక్షన్‌కు రూ.2 వేలు వసూలు చేసినట్లు చెప్పారు. ఈ అక్రమ వసూళ్లపై స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసామన్నారు. సంబంధిత అధికారులు విచారించి అక్రమాలకు పాల్పడిన సర్పంచిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైసిపి నాయకులు సోమన్న, లింగప్ప పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న వైసిపి యువ నాయకులు అర్జున్

దేవాలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి - కోసిగి రూరల్

మండలంలోని నెలకోసిగి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి నూతన ఆలయానికి రూ.10 వేలను కోల్మమాన్ పేట గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు ఉప్పలపాటి అర్జున్ మంగళవారం ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. కొద్దిరోజుల క్రితం మండలంలోని కోల్మన్ పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సాధువుల ఆశ్రమానికి గ్రామానికి చెందిన ఆర్జున్ రూ.10,001 ఆశ్రమ కమిటీ సభ్యులు యాండపలి అంజినయ్యకు అందజేశారు.

ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ నిర్ణయాలు

బహిరంగంగా ప్రకటించాలి

- ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ నిర్ణయాలు బహిరంగంగా ప్రకటించాలని ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్‌సిసి భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు మూడేళ్ల నుంచి కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉపాధి లేక, సాగు, తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జీవించేందుకు ఈ ప్రాంతం నుంచి దాదాపు 3, 4 లక్షల మంది ప్రజలు వలస వెళ్తున్నారని చెప్పారు. ఈనెల 5న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు, ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, కలెక్టర్ కోటేశ్వరరావు, సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సమావేశమై ఈ ప్రాంత అభివృద్ధి గురించి చర్చించారని తెలిపారు. ఆ చర్చలో ఏ నిర్ణయాలు చేశారో ఎవరికీ తెలియదని, ఆ నిర్ణయాలు బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రతాప్, సుధాకర్, రవి వర్మ, అనిల్, బసవరాజు, రాజ్ కుమార్, గంగన్న పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువకుని ఆత్మహత్య

చిప్పగిరి : మండలంలోని రామదుర్గం గ్రామానికి చెందిన బోయ నాగరాజు కుమారుడు బోయ శేఖర్ (16) మతిస్థిమితం లేకపోవడవంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబీకులు, గ్రామస్తులు మంగళవారం తెలిపారు. వీరి వివరాల మేరకు... బోయ శేఖర్‌కు మతిస్థిమితం సరిగా లేక రాత్రి 11, 12 గంటలకు ఇల్లు చేరుకుంటారు. రోజూ ఇలా వస్తుండడంతో తండ్రి కొద్దిగా మందలించారు. సోమవారం రాత్రి సమయంలో ఉరేసుకున్నారని తెలియడంతో వెంటనే వెళ్లి చూడగా ప్రాణాలు కోల్పోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లుకు తీసుకెళ్లారు.

యువకుని అదృశ్యం



దేవనకొండ : దేవనకొండ గ్రామానికి చెందిన ఎర్రగోటి షేకన్న కుమారుడు శేఖర్ అదృశ్యమైనట్లు మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... ఆదోని రైల్వే స్టేషన్‌లో అన్నదమ్ములతో చిన్న, చిన్న మాటలకు మనస్థాపానికి గురై వెళ్లిన వ్యక్తి గత పది రోజులుగా ఇంటికి తిరిగి రాలేదు. అనుమానం ఉన్న చోట వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎక్కడైనా కనిపిస్తే 9059865436, 9848048955 నెంబర్లకు తెలపాలని కుటుంబ సభ్యులు కోరారు.

భూసేకరణ న్యాయస్థానం ప్రిసైడింగ్ న్యాయమూర్తి
భూసేకరణ, పునరావాసము మరియు పునః పరిష్కరణ అథారిటీ,
తిరుపతి రీజియన్, తిరుపతి.
U/O 22, **రూల్ 4** of C.P.C.
సెక్షన్ 64(1) మరియు సెక్షన్ 66 R/W **సెక్షన్ 92:** Act 30 of **2013**
భూసేకరణ, ఒరిజినల్ పిటిషన్ నెం. 71/2019

ఒరిజినల్ పిటిషన్ నెం. 71/2019 నందు 2వ క్లైమెంట్ అయిన సోగరాజు భాగ్యమ్మ W/O లేట్ సోగ రాజు దేవ శిఖామణి 13.01.2019 తేదిన చనిపోయినట్లు జి.పి. గారు భూసేకరణ అధికారి (రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున ఐ.ఏ. నెం. 81/2020 ఈ కోర్టు నందు దాఖలు చేసి, అతని వారసులను C5, C6,C8 & C9 చేర్చమని వారి వివరములను ఈ క్రింది విధముగా ఉందని తెలిపియున్నారు.

1. యస్.రత్నరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 60 సంవత్సరాలు (C5)
2. యస్.మత్తేవ్ జయరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 56 సంవత్సరాలు (C6)
3. యస్.ప్రేమ సులోచనమ్మ D/o లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 50 సంవత్సరాలు (C8)
4. యస్.ఇందిరాని D/O లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 46 సంవత్సరాలు (C9)

పైన తెలిపిన వారు H.No. 49/50A-221, శ్రీరామ్ నగర్, కల్లూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లాలో కాపురము వున్నారని తెలుపుతూ తరువాత 20,06,2022 తేదిన జి.పి. గారు భూసేకరణ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున అమెండెడ్ రిఫరెన్స్ దాఖలు చేసిన తరువాత జడ్జి గారు పై తెలిపిన వారసులను అనగా C5, C6,C8 & C9 కు నోటీసు జారీ చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున 14.11.2022 తేదిన ఉదయం 10.30 గంటలకు ఈ న్యాయస్థానము (అథారిటీ) నందు హాజరై మీకు ఏదైనా అభ్యంతరములున్ననూ తెలుపవలసినదిగా ఆదేశించడ మైనది.

పై తేదీ నందు మీరు హాజరు కాని పక్షములో మీ పరోక్షము నందు చట్ట ప్రకారము తగు నిర్ణయము తీసుకొనబడునని తెలియజేయడమైనది.

ఎ.శ్రీనివాస్, M.Sc.,
భూ సేకరణ అధికారి మరియు
రెవెన్యూ డివిజన్ అధికారి,
నంద్యాల డివిజన్, నంద్యాల జిల్లా.

ఎల్. మధుసుధన్ రెడ్డి, B.Sc.,B.L.,
గవర్నమెంట్ ప్లీడరు
LA R&R అథారిటీ, తిరుపతి రీజియన్ తిరుపతి.

భూసేకరణ న్యాయస్థానం ప్రిసైడింగ్ న్యాయమూర్తి
భూసేకరణ, పునరావాసము మరియు పునః పరిష్కరణ అథారిటీ,
తిరుపతి రీజియన్, తిరుపతి.
U/O 22, **రూల్ 4** of C.P.C.
సెక్షన్ 64(1) మరియు సెక్షన్ 66 R/W **సెక్షన్ 92:** Act 30 of **2013**
భూసేకరణ, ఒరిజినల్ పిటిషన్ నెం. 74/2019

ఒరిజినల్ పిటిషన్ నెం. 74/2019 నందు 2వ క్లైమెంట్ అయిన సోగ రాజు భాగ్యమ్మ W/o లేట్ సోగరాజు దేవ శిఖామణి 13.01.2019 తేదిన చనిపోయినట్లుగా ఐ.ఏ.నెం. 97/2020 నందు భూసేకరణ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తెలుపుతూ అతని వారసులను C4 to C10 గా చేర్చమని కోరుతూ వారి వివరములను ఈ క్రింది విధముగా ఉందని తెలిపియున్నారు.

1. యస్. మేరీ D/o లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 65 సంవత్సరాలు
2. యస్. రత్నరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 60 సంవత్సరాలు
3. యస్. మత్తేవ్ జయరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 56 సంవత్సరాలు
4. యస్. రాజశేఖర్ S/o లేట్ సోగరాజు భాగ్యమ్మ వయసు 53 సంవత్సరాలు
5. యస్. ప్రేమ సులోచనమ్మ D/o లేట్ సొగరాజు భాగ్యమ్మ, వయసు 50 సంవత్సరాలు
6. యస్. ఇందిరాని D/o లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 46 సంవత్సరాలు
7. యస్. జయసూర్య రాజు S/O లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 42 సంవత్సరాలు

పైన తెలిపిన వారు H.No. 49/50A-221, శ్రీరామ్ నగర్, కల్లూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లాలో కాపురము వున్నారని తెలుపుతూ తరువాత 13.07.2022 తేదిన భూసేకరణ అధికారి (రెవిన్యూ డివిజనల్ అధికారి/ భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున అమెండెడ్ రిఫరెన్స్ దాఖలు చేస్తూ మిమ్ము C4 to C10 గా చేర్చమని కోరియున్నారు.

కావున 14.11.2022 తేదిన ఉదయం 10.30 గంటలకు ఈ న్యాయస్థానము (అథారిటీ) నందు హాజరై మీకు ఏదైనా అభ్యంతరములున్ననూ తెలుపవలసినదిగా ఆదేశించడ మైనది.

పై తేది నందు మీరు హాజరు కాని పక్షములో మీ పరోక్షము నందు చట్ట ప్రకారము తగు నిర్ణయము తీసుకొనబడునని తెలియజేయడ మైనది.

ఎ.శ్రీనివాస్, M.Sc.,
భూ సేకరణ అధికారి మరియు
రెవెన్యూ డివిజన్ అధికారి,
నంద్యాల డివిజన్, నంద్యాల జిల్లా.

ఎల్. మధుసుధన్ రెడ్డి, B.Sc.,B.L.,
గవర్నమెంట్ ప్లీడరు
LA R&R అథారిటీ, తిరుపతి రీజియన్ తిరుపతి.

IN THE COURT OF THE HON'BLE
II ADDL.CHIEF JUDGE
CITY CIVIL COURT
AT::HYDERABAD
MVOP NO. 420. of 2017

Between:-
B.Nagamani & others ....Petitioners.
AND
E.Hussainaiah & others ....Respondents.

NOTICE


To
E. Ravi kumar S/o. E.Hussainaiah, Aged : Major, Occ: Driver of the vehicle No. AP21 AG 1631, R/o.H.No.87/136/12, Section colony, Ward No.13, Kurnool District, A.P.
.... Re sp on dent No. 3.

Please take notice that the petitibners above named filed the above claim petition against you and others claiming compensation on account of death of Burra Ramadevi in road accident.

The above said case is posted to 30-11-2022 for your appearance and counter if any. Therefore, you are hereby requested to appear either in person or through an advocate duly instructed on the above said date i.e. **30-11-2022** at **10.30** a.m.before the above said court and file your counter if any. Failing which the matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT //

P. NARASIMHA
Advocate
H.No.13-68/A/1,
Road No.6, CMR colony,
Almasguda (v), Balapur(m) R.R.Dist,
Pin:500058.Cell:9100085959
Counsel for petitioner





స్థి(గ)తి మారదు

- టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కరువు - నివాసానికి అనుకూల వాతావరణం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ప్రభుత్వం పేదలకు ఇళ్లు ఇవ్వాలని టిడ్కో ఇళ్లు ఇచ్చినా ఉపయోగం లేని పరిస్థితి నెలకొంది. టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కరువయ్యాయి. నివాసానికి అనుకూల వాతావరణం ఉండటంతో లబ్ధిదారులు వాటిలో ఉండేందుకు ఆసక్తి చూపడం లేదు...

పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలన్న ఉద్దేశంతో టిడిపి ప్రభుత్వంలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో టిడ్కో గృహాల పేరుతో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. తరువాత ప్రభుత్వం మారడంతో అవి అలానే ఉండి పోయాయి. వైసిపి ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు ఇచ్చేందుకు ఆర్బాటంగా కార్యక్రమాలు నిర్వహించింది. ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలు పెట్టింది. నంద్యాల జిల్లా పరిధిలో నంద్యాలతో పాటు ఆళ్లగడ్డ, డోన్‌లో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. నంద్యాలలోని నందమూరి నగర్‌లో 3,904 ఇళ్లు, అయ్యలూరి మెట్ట దగ్గర 2,272 ఇళ్లు, ఎస్ఆర్‌బిసి కాలనీలో 3,824 ఇళ్లను నిర్మించారు. ఆళ్లగడ్డలో చింతకుంట గ్రామ శివార్లలో 1,296 ఇళ్లు, డోన్‌లో హైవే సమీపంలో 306 ఇళ్లను కట్టించారు. ఎక్కడా కూడా లబ్ధిదారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేదు. ఈ ఇళ్లకు విద్యుత్, మంచినీటి సైకర్యం, రోడ్లు, డ్రైనేజీ వంటివి ఏర్పాటు చేయలేదు. ఇళ్లు కూడా శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. పూర్తి అయిన ఇళ్లను కరోనా సమయంలో క్వారంటైన్ కేంద్రాల కోసం ఉపయోగించడంతో ప్రస్తుతం అవి నివాసానికి అనుకూలంగా లేవు. టిడ్కో గృహాలు నివాసానికి అనుకూలంగా లేకపోవడంతో లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండేందుకు ఆసక్తి చూపడం లేదు.

అద్దె ఇళ్లే దిక్కు..

ప్రభుత్వం టిడ్కో గృహాల పేరుతో ఇళ్లను కేటాయించినా వాటిలో మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు వెళ్లకపోవడంతో అద్దె ఇళ్లే దిక్కవుతున్నాయి. నెలకు రూ.4 నుంచి రూ.5 వేల ఇంటి అద్దె కట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మరో వైపు టిడ్కో గృహాలకు బ్యాంకులు ఇచ్చిన రుణాలను కూడా కొందరు లబ్ధిదారుల నుంచి వసూలు చేస్తుండటంతో ఆయా లబ్ధిదారులకు భారం రెట్టింపవుతోంది.

రూ.30 వేలు ఇస్తేనే ఆన్‌లైన్ చేస్తారంటా..

- మీరైనా న్యాయం చేయండి సారూ..
- పైసలిస్తేనే పనులు.. లేదంటే పెండింగ్‌లోనే..
- వెలుగోడు తహశీల్దార్‌పై కలెక్టర్‌కు బాధిత రైతు ఫిర్యాదు
- ఏడాదిగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని మరో రైతు ఆవేదన

ప్రజాశక్తి - వెలుగోడు

'నాకు 2251 సర్వే నెంబర్‌లో ఒకటిన్నర ఎకరా పొలం ఉంది. నా పొలానికి సంబంధించి అన్ని పత్రాలు ఉన్నాయి.. పొలాన్ని ఆన్‌లైన్ చేయాలని తహశీల్దార్ మహమ్మద్ రఫీకు అనేకసార్లు విన్నవించుకున్నాను. పొలాన్ని ఆన్‌లైన్ చేయాలంటే రూ. 30 ఇవ్వాలని తహశీల్దార్ చెప్పాడు.. అంత డబ్బు ఇవ్వలేనని, నాకు అంత ఆర్థిక స్థోమత లేదని చెప్పినా వినడం లేదు.. డబ్బు ఇస్తేనే పొలాన్ని ఆన్‌లైన్ చేస్తాను... లేదంటే లేదు.. అని చెబుతున్నాడు.. కలెక్టర్ సారూ.. మీరైనా న్యాయం చేయండి' అంటూ వెలుగోడుకు చెందిన రైతు పోలా బోయిన రాజారావు అలియాస్ శేఖర్ కన్నీటి పర్యంతమయ్యాడు.



కలెక్టర్‌కు సమస్య విన్నవించుకుంటున్న రైతు అహ్మద్ ఖాన్

ఈ కష్టాలు ఈ ఒక్క రైతువే కాదు... ఇలా చాలా మంది రైతులకు ఉన్నాయి.. రైతుల వద్దనే కాకుండా ప్రజలకు, విద్యార్థులకు సంబంధించి ఏ సర్టిఫికెట్లు మంజూరు చేయాలన్నా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పనిని బట్టి 500 రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు వసూలు చేస్తారని, తహశీల్దార్ కార్యాలయంలో పైసలు ఇవ్వనిదే ఏ ఒక్క పనీ జరగదని వెలుగోడు ప్రజలు బాహాటంగానే చెబుతున్నారు.

వెలుగోడు పట్టణంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ మంగళవారం ఆకస్మికంగా పర్యటించారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం, రైతు భరోసా కేంద్రం, సచివాలయం-2, బాలికల ఉర్దూ పాఠశాలలోని నాడు-నేడు పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్దకు వచ్చిన రైతులతో, అర్జీదారులతో నేరుగా కలెక్టర్ మాట్లాడారు. రైతులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. తహశీల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారని, లేకపోతే పెండింగ్‌లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ తన పొలం అన్‌లైన్ కోసం సంవత్సరం నుంచి తహశీల్దార్ కార్యాలయానికి తిరుగుతున్నానని చెప్పారు. తహశీల్దార్లు బదిలీ అవుతున్నారు కానీ ఏడాదిగా తన సమస్యను ఎవరూ పరిష్కరించడం లేదన్నారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ రైతుల సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్ డబ్బులు అడిగినట్లు తగిన ఆధారాలను అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీనిచ్చారు. ఈయన వెంట ఆర్‌డిఒ దాసు, వెలుగోడు ఎంపిడిఒ అమానుల్లా, డిటి శ్రీనివాసులు, హౌసింగ్ ఎఇ శ్రీను, విద్యుత్ శాఖ ఎఇ రవీంద్ర నాయక్, ఎంపిపి లాలం రమేష్, మండల అధికారులు ఉన్నారు.



శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రారంభోత్సవంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

యువతకు ఉపాధి అవకాశాలు

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి
- శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - బేతంచెర్ల

మారుతున్న కాలానికి అనుగుణంగా రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో డ్రోన్ పైలెట్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం బేతంచర్ల పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో డ్రోన్ పైలెట్ శిక్షణను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హత కలిగిన యువత డ్రోన్ పైలెట్ శిక్షణను పొంది ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రోన్ పైలెట్ శిక్షణను మొదటి బ్యాచ్ 30 మందితో ప్రారంభించినట్లు శిక్షకులు సుల్తాన్ షఫీ తెలిపారు. రెండు నెలల పాటు మల్టీపర్పస్ డ్రోన్ తిరుపతి వారిచే శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ రెడ్డి వెంకటేశ్వర్లు, నజీర్ భాష, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీకృష్ణ, మద్దిలేటి, ముర్తుజావలి, శివయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రహదారుల భద్రతకు పటిష్ట చర్యలు

- ఇరుకు రోడ్లను వెడల్పు చేయాలి
- గుర్తించిన ప్రమాద ప్రదేశాల్లో నివారణ చర్యలు
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జాతీయ, రాష్ట్ర రహదారులు, పట్టణాల్లోని ముఖ్య కూడళ్లలో ప్రమాద బ్లాక్ స్పాట్లను గుర్తించి భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో రహదారుల భద్రత, ప్రమాదాల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల నియంత్రణకు యాక్సిడెంట్ జోన్లను గుర్తించి రహదారి భద్రత ప్రమాణాలు పటిష్టంగా అమలు పరచాలన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలని ఉప రవాణా, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి తదితర సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీలో నిర్ణయం తీసుకొని అందుబాటులో ఉన్న నిధులతో భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. అవసరమైన నిధులు అందుబాటులో లేకపోతే పక్కా ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం బ్రిడ్జిపై బస్టాండు-నూనపల్లెకు వెళ్లే మలుపు ఇరుకుగా, ప్రమాదకరంగా ఉందని, అదనపు ఫిల్లర్లు వేసి రోడ్డు వెడల్పునకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. అలాగే ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి నూనెపల్లి జంక్షన్ వరకు రహదారి విస్తరణకు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. అతివేగంగా వాహనాలు నడిపే వ్యక్తులపై రవాణా, పోలీసు శాఖలు కఠినంగా వ్యవహరించాలన్నారు. వై.జంక్షన్, నూనెపల్లి క్రాస్ రోడ్, టెక్కి సర్కిల్ తదితర ప్రదేశాల్లో ప్రమాదాల నియంత్రణకు గుర్తింపు సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్, పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రమాదకర స్థలాల్లో 108 వాహనాలు, వాటి పరిసర పిహెచ్‌సీల్లో వైద్య సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఒకు సూచించారు. ఆర్టీసీ బస్సులు గుర్తించిన ప్రదేశాల్లోనే నిలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్‌పి రఘువీరా రెడ్డి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రహదారుల్లో స్పీడ్ గన్స్, సిసి కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రోడ్డు భద్రత పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా రవాణాధికారి నిరంజన్ రెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ, ఆర్టీసీ రీజనల్ మేనేజర్, డిఎస్పీ మహేశ్వర రెడ్డి, ఎంవిఐలు శ్రీకాంత్, రవి శంకర్ నాయక్, జిటి నాయుడు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, ఎస్‌పి రఘువీరా రెడ్డి తదితరులు

15 వరకు ఆర్‌బికెలో వివరాలు నమోదు చేసుకోండి

- మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నాగరాజు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని రైతులు మొక్కజొన్న, సజ్జ, వేరుశనగ పంట ఉత్పత్తులను మార్కెట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు ఈ నెల 15వ తేదీ వరకు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న, సజ్జ, వేరుశనగ పంట ఉత్పత్తులను ఈ ఏడాది కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం టార్గెట్ ఇచ్చిందన్నారు. ఎవరైనా రైతులు తమ ఉత్పత్తులను అమ్మదలచిన వారు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మొక్కజొన్న 25 వేల టన్నులు, సజ్జ 1,500 టన్నులు, వేరుశనగ పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. మొక్కజొన్నకు క్వింటా రూ.2 వేల నుండి రూ.2,150, సజ్జ క్వింటా రూ.2,350, వేరుశనగ క్వింటా రూ. 5,850 మద్దతు ధర కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నాగరాజు

ఆలయాలు మూసివేత



బాల అకాడమీ పాఠశాలలో స్టీమ్ డే నిర్వహిస్తున్న దృశ్యం

బాల అకాడమీలో ఘనంగా స్టీమ్ డే

నంద్యాల : నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో స్టీమ్ డే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎంజివి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబరు 8వ తేదీ ఈ స్టీమ్ డేను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పిల్లల చదువుకు సహాయకరంగా ఈ స్టీమ్ కార్యక్రమంను ఏర్పాటు చేశామన్నారు. స్టీమ్ అనగా ఎస్-సైన్స్ టి టెక్నాలజీ, ఈ-ఇంజనీరింగ్, ఎం-మాథమాటిక్స్ వాటి ప్రాముఖ్యత విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ హరిచందన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో తానా అధ్యక్షుడు

- పేదలకు అన్నదానం, వస్త్రదానం

ప్రజాశక్తి - శిరివెళ్ల

అమెరికా రాష్ట్రంలోని తానా అధ్యక్షులు, శిరివెళ్ళ మండలం రాజనగరం గ్రామ నివాసి ప్రముఖ పారిశ్రామిక వేత్త శృంగవరపు నిరంజన్ మంగళవారం పలు సామాజికసేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. నిరంజన్ తన తల్లి 3వ వర్ధంతి సందర్భంగా మహిళలకు చీరలు, మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ల్యాప్ ట్యాప్‌లు పంపిణీ చేశారు. అనంతరం రాజనగరం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. భవిష్యత్తులో కర్నూలు జిల్లాతో పాటు రాయలసీమ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.అమెరికాలో తెలుగువారికి ఎటువంటి సహకారం కావాలన్నా అందుబాటులో ఉండి అందిస్తానని తెలియజేశారు. తానా సంస్థ నుండి ఈపాటికే సుమారు 20 కోట్ల రూపాయల నిధులతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాలపాటి పుల్లయ్య చౌదరి, వైసిపి నాయకులు నరసింహారెడ్డి, హుస్సేన్ రెడ్డి, ఇతర ప్రముఖులతోపాటు పలు గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న తానా అధ్యక్షులు శృంగవరపు నిరంజన్

ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కలంకారి కళలపై శిక్షణ

- మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : నాబార్డు డిడిఎం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కలంకారి కళలపై నాబార్డు సహకారంతో ఆళ్లగడ్డ సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఇస్తున్న శిక్షణను 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరంలోపు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ డిడిఎం ఎ.పార్థవ పేర్కొన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల గ్రామం ఇందిరమ్మ కాలనీలో ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కలంకారి కళలపై ఇస్తున్న శిక్షణ కార్యక్రమానికి నాబార్డ్ డిడిఎం ఎ.పార్థవ, ఎల్‌డిఎం సత్యనారాయణ, కెడిసిసి బ్యాంక్ జనరల్ మేనేజర్ శివ లీల, ఆళ్లగడ్డ బ్రాంచ్ మేనేజర్ రమణమ్మలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిడిఎం పార్థవ మాట్లాడుతూ ఎన్జీవో సంస్థల ద్వారా మహిళలకు ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కలంకారి కళలపై శిక్షణ ఇప్పించి వాటిలోని మెలకువలను నేర్పిస్తామన్నారు. శిక్షణ కాలంలో ప్రతి ఒక్కరికి స్టైఫండ్ ఉంటుందన్నారు. శిక్షణ పూర్తవగానే ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. కెడిసిసి బ్యాంక్ జిఎం శివలీల, ఎల్‌డిఎం సత్యనారాయణ, ఆళ్లగడ్డ కెడిసిసి బ్యాంక్ మేనేజర్ రమణమ్మలు మాట్లాడుతూ ఈ శిక్షణలో మంచి నైపుణ్యత సాధించిన వారికి స్వయంకృషితో పైకి వచ్చేందుకు తక్కువ వడ్డీతో రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్య రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఎన్జీవో ప్రదీప్ కుమార్, అడ్వైజర్ సురేష్, ట్రైనర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాబార్డు డిడియం పార్థవ

షాపులకు ట్రేడ్ లైసెన్స్‌లు రెన్యువల్ చేయాలి

- మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

షాపులకు ట్రేడ్ లైసెన్స్‌లు తప్పని సరిగా రెన్యువల్ చేసుకునేలా యజమానులకు సూచించాలని మున్సిపల్ కమిషనర్ సి.రవి చంద్రారెడ్డి సంబంధిత విభాగాల మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మునిసిపల్ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్, శానిటరీ ఇన్స్పెక్టర్స్‌తో కలిసి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తమ తమ వార్డు పరిధిలోని అన్ని షాపులకు ట్రేడ్ లైసెన్స్‌ల గురించి రెన్యువల్ చేసుకోని వారు ఉంటే రెన్యువల్ చేయించాలన్నారు. డ్రైనేజీ సమస్య వున్న ప్రాంతాల్లో కొత్తగా డ్రైనేజీ నిర్మించుకోవాలని, రోడ్స్ డివైడర్స్ పక్కన ఉన్న మట్టిని, స్వీపింగ్ మెషిన్స్ ఫోగ్గింగ్ చేయాలన్నారు. వీధుల్లో రాత్రి పూట వీధి దీపాలు వెలగని ప్రాంతాలను గుర్తించి లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. అలాగే క్లాప్ శానిటేషన్‌పైన ఇంప్రూవ్మెంట్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రవిచంద్రా రెడ్డి

వెర్రి గోవిందులరాజు స్వామి ఆరాధనోత్సవంలో బిసి ఇందిరా

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని తిమ్మానాయునిపేట గ్రామంలో టిడిపి నాయకుల ఆహ్వానం పిలుపు మేరకు కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా వెర్రి గోవిందలరాజు స్వామి 265వ ఆరాధన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరారెడ్డి మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కామినేని కృష్ణ రంగారెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, టిడిపి యువత మండల అధ్యక్షుడు గొంగటి హుసేన్ రెడ్డి, కార్యదర్శి నంద్యాల ప్రసాద్, ఎంవి.శివరామిరెడ్డి, వివేక్ రెడ్డి, గోపాల్, బాల సుబ్బ రాయుడు, గిరి బాలు, వెంకటేశ్వర్లు, హాజీవలి, బాబు, కోటేశ్వరరావు, గురుకుమార్, జీవ ఓబులేసు, నాగచౌడయ్య, బాయికాడి బ్రదర్, చంద్రుడు, సిఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆరాధనోత్సవంలో పాల్గొన్న బిసి ఇందిరా రెడ్డి

విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన అవసరం

- విద్యుత్ ఎఇ రాఘవేంద్రారెడ్డి

ప్రజాశక్తి - రుద్రవరం

విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజలు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని విద్యుత్ శాఖ ఎఇ రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలను తాకరాదని, స్తంభాలకు తాకుతూ వెళ్లే టెలిఫోన్, టెలివిజన్ కేబుళ్లు తాకరాదని చెప్పారు. నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లకూడదని చెప్పారు. సబ్‌స్టేషన్ చుట్టూ ఉన్న రక్షణ తీగలను పట్టుకోకూడదని తెలిపారు. భవన నిర్మాణం పనుల్లో విద్యుత్ వైర్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. తడిబట్టలు, తడిచేతులతో విద్యుత్ పరికరాలు ముట్టుకోరాదన్నారు. మరమ్మతులు చేయకూడదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ చెత్త వేయడం, సబ్‌స్టేషన్ వారి అనుమతులు లేకుండా విద్యుత్ స్తంభాలు ఎక్కడం లాంటివి చేయకూడదని చెప్పారు. ఇంటికి సొంతంగా వైరింగ్ చేయడం, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మూత్ర విసర్జన చేయడం, విద్యుత్ స్తంభాలకు పశువులను కట్టడం లాంటివి చేయకూడదని తెలిపారు. ఇంటిలో ఉన్న ఫ్రిజ్, వాషింగ్ మెషీన్ వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాలన్నారు. వేడి నీరు ఉన్న ప్రదేశాల్లో విద్యుత్ పరికరాలు ఉంచకూడదని, చేతులు తడిగా ఉన్నప్పుడు స్విచ్ లు తాకకూడదని, స్విచ్ ఆఫ్ చేయకుండా ప్లగ్‌లను తీయకూడదని తెలిపారు. పిల్లలకు అందేంతఎత్తులో ప్లగ్గులు ఉంచకూడదన్నారు. ఎలాంటి విద్యుత్ వైర్లు తెగిపడినా, వాలినా లోకల్‌గా ఎలాంటి రిపేర్లు చెయ్యరాదని, వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. లేనియెడల 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. వెంటనే సమస్యను అధికారులు పరిష్కారం చేస్తారన్నారు. వ్యవసాయ బోర్లకు ఏవైనా పాత సర్వీస్ వైర్లు ఉంటే వాటిని మార్చుకోవాలని కోరారు. ఈ జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించుకోవచ్చని తెలిపారు.

ఆళ్లగడ్డ డిఎస్‌పిగా సుధాకర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



డిఎస్‌పి సుధాకర్ రెడ్డి

ఆళ్లగడ్డ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిగా ఇడమకంటి సుధాకర్ రెడ్డిని నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జరిగిన బదిలీల్లో ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పీగా ఉన్న సుధాకర్ రెడ్డిని ఆళ్లగడ్డ డిఎస్పీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రెండు, మూడు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత డిఎస్పీ వెంకట రామయ్యను ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేసినట్లు తెలిసింది. కాగా సుధాకర్ రెడ్డి ఆళ్లగడ్డ ప్రాంతానికి సుపరిచిత అధికారిగా చెప్పవచ్చు. ఆయన చాగలమర్రి, ఆళ్లగడ్డ గ్రామీణ ఎస్సైగా, ఆళ్లగడ్డ రూరల్ సిఐగా విధులు నిర్వహించారు.

కుందూనదిలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

మండలంలోని బోడెమ్మనూరు గ్రామ సమీపంలో కుందూనదిలో యువకుడు గల్లంతయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రారం.. కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామానికి చెందిన అంబటి వెంకట కొండారెడ్డి (20) సోమవారం పెదనాన్న పిచ్చుల చిన్న పుల్లారెడ్డి ఇంటికి వచ్చాడు. శివాలయం వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయటికి వెళ్లాడు. శివాలయం సమీపంలో ఉన్న కుందూ నదిలో కాళ్లు శుభ్రపరచుకోవడానికి వెళ్లి కాలు జారి అందులో పడిపోయాడు. ఈ ఘటనను చూసిన చాకలి మల్లేష్ వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. ఉయ్యాలవాడ ఎస్సై సత్యనారాయణ, ఆళ్లగడ్డ ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

పినతల్లి చెర నుండి చిన్నారులు విడుదల

నంద్యాల రూరల్ : నంద్యాల పట్టణంలోని దేవ నగర్ కాలనీకి చెందిన చిన్నారులను పినతల్లి పెట్టే చిత్రహింసల నుండి శిశు సంక్షేమ శాఖ అధికారులు విడిపించారు. పట్టణంలోని అంగన్వాడీ రెండవ సెంటర్ పరిధిలోని చిన్నారులను పిన తల్లి చిత్రహింసలకు గురి చేస్తుందని స్థానికుల సమాచారం మేరకు మంగళవారం ఐసిడిఎస్ పిడి లీలావతి అక్కడికి చేరుకున్నారు. సిడిపిఒ చంద్రకళ, ఎస్‌బిసిసి కోఆర్డినేటర్ విజయ్ కుమార్, సిడిపిఎం నాగేశ్వరరావు, మూడవ పట్టణ పోలీస్ వారి సహకారంతో పిల్లలను పరిశీలించి వారిని ఆళ్లగడ్డ పట్టణంలోని చిల్డ్రన్ వసతి గృహానికి సిడిపిఎం నాగేశ్వరరావుతో పంపించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.



బాధిత చిన్నారులతో ఐసిడిఎస్ అధికారులు

రైతులకు శాశ్వత పరిష్కారం చూపండి : టిడిపి

చాగలమర్రి : మండలంలోని నేలంపాడు, గొట్లూరు గ్రామాలలో వరద నీటితో మునిగిన పంట పొలాల రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ దేవగుడి భూపేష్ రెడ్డి కోరారు. మంగళవారం గత నెలలో వర్షాలకు నేలంపాడు గ్రామంలో నీట మునిగిన పంటపొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు వెంకటేశ్వర రెడ్డి, జనార్ధన్‌రెడ్డి,పెద్ద ఓబులేసు, నారాయణ, వెంకటేశ్వర్లు, జంగాలపల్లె, కొట్టాలపల్లె, రైతులు పాల్గొన్నారు.

కల్లుగీత వృత్తితో ప్రయోజనం లేదు : జై గౌడ సేన

ప్రజాశక్తి - నందికొట్కూరు

రాష్ట్రంలో కల్లు గీత వృత్తితో గౌడ కులస్తులకు ఎలాంటి ప్రయోజనం లేదని జై గౌడ సేన నాయకులు పేర్కొన్నారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని జై గౌడ సేన రాష్ట్ర యువజన కార్యాలయం నందు జై గౌడ్ సేన రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు జి మహేష్ గౌడ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు జవ్వాజి చంద్రశేఖర్ గౌడ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిట్ట ఎల్ల గౌడ్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం కల్లుగీత వృత్తి ద్వారా ఈత చెట్లను వేసి పెంచుకోమని చెప్తుందంటే చనిపోవడానికి ప్రోత్సహిస్తున్నట్లు ఉందన్నారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు ఈ నాగేంద్ర గౌడ్, రాష్ట్ర యువజన సంఘాదారుడు సిద్ధు గౌడ్, తాలూకా అధ్యక్షులు జవ్వాజి సురేష్ గౌడ్, తాలూకా కార్యదర్శులు దస్తగిరి గౌడ్, బి.బాలకృష్ణ గౌడ్, జిల్లా అధ్యక్షులు జి.శంకర్ గౌడ్, మండల అధ్యక్షులు నాగార్జున గౌడ్, ఎల్లగౌడ్,మద్దిలేటి గౌడ్ పగిడ్యాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిరపలో వేరు కుళ్ళు నివారణ జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - పగిడ్యాల

మిరపలో ఎండు తెగుళ్లు, వేరు కుళ్లు నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం కర్నూలు ప్రిన్సిపల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ రామకృష్ణారావు రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని లక్ష్మాపురం, బీరవోలు, కొట్టాలు,పాలమర్రి గ్రామాలలోని మిరప పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు రైతులకు సూచించారు. ఇలా చేయడం వల్ల వేరు కుళ్ళు నివారించావచ్చన్నారు.సస్య రక్షణ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏఆర్‌కె రావ్, రైతులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కాటసాని, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

పేద ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లె తండా, ఉమ్మాయపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు, జిల్లా పరిషత్ చైర్మన్‌కు ఆయా గ్రామాల సర్పంచులు మొలక రాజారెడ్డి, ఎస్.లక్ష్మీదేవి, వైసిపి నాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు ఉమ్మాయిపల్లె తండాలో సిసి రోడ్లు, వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ కులమతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం [illegible] ల్లాపురం కొండయ్య గౌడ్, అప్పల అమర్నాథ్, జగన్, బెలుం ఉపసర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, తిమ్మనాయునపేట కుమార్ గౌడ్, సత్తెగాడు రామిరెడ్డి, హనుమంతు గుండు, సింగల్ విండో అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, టిసి వెంకటరాముడు, ఓబయ్య, రమణ, రాజు, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, తహశీల్దార్ ధోని ఆల్ ఫ్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజు, ఆర్డబ్ల్యుఎస్ సుబ్రమణ్యం, ఆయా శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

శ్రీశైలం ప్రాజెక్టు : సుండి పెంటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండో రోజుకు చేరుకుంది. మంగళవారం ఉదయం నుండి పూర్ణ నంద ఆశ్రమము, మేదర బజారు, రాజీవ్ కాలనీ (లంబాడి కాలనీ) మటన్ మార్కెట్, ఆంజనేయ స్వామి దేవాలయము, పీర్ల చావిడి వీధుల వరకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. సమస్యలను తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, ఆత్మకూరు ఎంపీడీవో మోహన్ కుమార్, నాయకులు భరత్ రెడ్డి, వట్టి వెంకటరెడ్డి,గుండయ్య యాదవ్, ప్రవీణ్ తేజ, బద్రు నాయక్, పాపారావు ,కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకులో ఎమ్మెల్యే శిల్పా

పట్టణ అభివృద్ధే లక్ష్యం : మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణ అభివృద్ధే లక్ష్యం అని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 12,13,14,27 వార్డులలో మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ పి కిషోర్. బైరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోనే సుమారు రూ.2 కోట్ల 87 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. బైరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో వార్డులలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, ముచుమారి బాష, చరణ్ తేజ, బొల్లెద్దుల ఏసన్న, రవి, రామకృష్ణ, కిరణ్ కుమార్ రెడ్డి,నరేష్, పగిడ్యాల రాజు, సుంకన్న, ప్రవీణ్ వార్డు, ప్లానర్లు, సచివాలయ ఇ తదితరులు పాల్గొన్నారు.

9న జాతీయ న్యాయసేవా దినోత్సవం

- జూనియర్ సివిల్ జడ్జి జె.కిషోర్ కుమార్

ప్రజాశక్తి - బనగానపల్లె

చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ఈనెల 9న ఉదయం 10 గంటలకు స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ జె.కిశోరకుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987లో న్యాయ సేవాధికార సంస్థల చట్టం తీసుకువచ్చారని, 1995 నవంబరు 9న అమల్లోకి వచ్చిందని తెలిపారు. న్యాయసేవా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కోర్టు ఆవరణ నుంచి పెట్రోల్ బంక్ సర్కిల్ వరకు ర్యాలీ చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టిఆర్.జగన్నాథ రెడ్డి, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా కుటుంబానికి అండ : సర్పంచి

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ బీమా పథకం బాధిత కుటుంబానికి కొండంత అండ అని రహిమాన్‌పురం గ్రామ సర్పంచి ప్రమీలమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రంగస్వామి అన్నారు. మండల పరిధిలోని నాగమల్లకుంట గ్రామానికి చెందిన మాధవ స్వామి గత వారాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా.. ఆయన కుటుంబానికి బీమా పథకం కింద పదివేల రూపాయల చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, రాముడు, సూర్య కుమార్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : పిడి

ప్రజాశక్తి - పగిడ్యాల

డ్వాక్రా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో పిఎంఎఫ్ఎంఇ పథకం కింద మంజూరైన ఫుడ్ ప్రాసెస్ యూనిట్ ను ఆయన పరిశీలించారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. పిఎంఎఫ్ఎంఇ పథకం కింద మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు మూడు మంజూరైయవన్నారు. యూనియన్ బ్యాంక్ పరిదిలో రెండు,ఇండియన్ బ్యాంక్ పరిదిలో ఒకటి ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు మంజూరైయవన్నారు. ఈ పథకం కింద రూ1 లక్షల రుణం మంజూరవుతుం దని రూ35 వేలు సబ్సిడి ఉంటుందన్నారు. రుణం తీసుకోని యూనిట్ ప్రారంభించడంతో వారి కుటుంబానికి అదనంగా రూ20 వేలు సంపాదించే అవకాశం ఉందన్నారు. పొదుపు సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఆర్థిక పరిస్థితులు వేరుగు పరుచుకునేందుకు ఇలాంటి పథకాలు ఎంతోఉపయోగపడతయాన్నారు. మహిళలు పథకాలను సద్వినియోగం చేసుకోని మీ కుటుంబా అర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటసుబ్బయ్య, ఎపిఎం శ్రీనివాసులు, ఏరియా కోఆర్డినేటర్ కల్పలత,సిసిలు ఉమామహేశ్వరి, యాపిలయ్య, జంగిలయ్య, నాగన్న, బుక్కీపర్లు .లబ్ధిదారుల పాల్గొన్నారు.



ఫుడ్ ప్రాసెస్ యూనిట్‌ను పరిశీలిస్తున్న పైబి శ్రీధర్‌రెడ్డి

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని మంజూరైన గృహ నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని ఎంపిడిఒ వెంకటరమణ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నాడు-నేడు, గృహ నిర్మాణలపై ఇంజనీర్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారులకు అవహగహన కల్పించాలన్నారు. మనబడి, నాడు-నేడు పనులో నాణ్యతతో నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుభాన్, పిఆర్ ఎఇ వెంకటేశ్వర్లు పాల్గన్నారు.



ఎంపికైన క్రీడాకారులతో ప్రజా ప్రతినిధులు

అట్టహాసంగా.. జూనియర్ ఖోఖో సెలక్షన్స్

ప్రజాశక్తి - ఆత్మకూర్

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అండర్ 18 జూనియర్ ఖోఖో సెలక్షన్స్ మంగళవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చీఫ్ కోచ్ భూపతి, వైఎస్ఆర్ సీపీ నాయకులు పువ్వాడి భాస్కర్, అంజద్ అలీ, నంద్యాల జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి రవికుమార్, జిల్లా ఖోఖో అధ్యక్షులు శంకర్ పోటీలను ప్రారంభించారు. పువ్వాడి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక కావాలని పేర్కొన్నారు. 300 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారని ఖోఖో ప్రధాన కార్యదర్శి పి ప్రభాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, శేషి రెడ్డి ,గిడ్డయ్య, శంకరయ్య, దేవానంద్, సుదర్శన్ ,చంద్రశేఖర్, సురేష్ నాయుడు నాగశేషులు, పద్మ, శశికళ, బాబు, శ్రీనివాసులు, ప్రతాప్, సుధాకర్, మురళి నాయక్ పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలో జరిగిన కౌలు రైతుల సంఘం మూడో మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జిల్లా అధ్యక్షుడిగా మార్క్, ప్రధాన కార్యదర్శిగా సామన్న, నరసింహు లు, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఏలియా కోశాధికారిగా రవికుమార్, 9 మంది కమిటీ సభ్యులతో కలిసి 16 మందితో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

జాతీయ ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ కింద రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను ఎంపీడీవో సుబ్బరాజు మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మండలంలోని బందర్లపల్లి గ్రామంలో 'చెత్త నుండి సంపద తయారీ కేంద్రం' నిర్మాణానికి ఎపిఒ గంగన్న, వైసీపీ నాయకులు యాతం వెంకట శివరామిరెడ్డిలతో కలిసి మార్కింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రాజా బాబు, నాయకులు రామకృష్ణుడు, రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ బాల రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి : వ్యకాస

కొత్తపల్లి : మండలం దుద్యాల గ్రామంలో అప్పుల భారం భరించలేక ఆత్మహత్య చేసు కున్న రైతు ప్రాతకోట చంద్రుడు కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, రైతు సంఘం జిల్లా నాయకులు పి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం దుద్యాల గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న చంద్రుడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల రైతులు అప్పలపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇది ప్రభుత్వ హత్యగానే భావిస్తున్నామని అన్నారు. నాలుగేళ్లుగా పంటలు పండక, పంటలకు గిట్టుబాటు లేక పాత అప్పులకు కొత్త అప్పులు తోడై 12 లక్షల రూపాయల పైననే ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పు చేయడం జరిగిందన్నారు.

అప్పుల భారంతో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సంవత్సరం గడవకముందే ఇదే మండలంలో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు ఇప్పటికైనా కరువు నిర్వాహన చర్యలు చేపట్టి ప్రభుత్వం రైతులను ఆత్మహత్యల నుండి కాపాడాలని కోరారు.



రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు

గోవిందులరాజు స్వామి ఆరాధనోత్సవంలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని తిమ్మానాయునిపేట గ్రామంలో వైసిపి నాయకుల ఆహ్వానం పిలుపు మేరకు కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా మంగళవారం జరిగిన వెర్రి గోవిందలరాజు స్వామి 265వ ఆరాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పేరం సత్యనారాయణ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, నాయకులు ఉన్నారు

బాలల హక్కులపై అవగాహన సదస్సు

నంద్యాల రూరల్ : నంద్యాల పట్టణంలోని బర్డ్స్ సంస్థ కార్యాలయంలో బాలల హక్కుల మహోత్సవాలలో భాగంగా యుఎన్ఐసిఈఎఫ్, బిఐఆర్‌డిఎస్, మదర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం బాల బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల భద్రత జిల్లా అధికారి శారద మాట్లాడుతూ బాల బాలికల భద్రత హక్కుల గురించి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. బర్డ్స్ సంస్థ అధినేత పాల్ రాజారావు మాట్లాడుతూ బాల బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదిక తయారు చేసి జిల్లా అధికారులకు పంపినట్లు చెప్పారు. నివేదికపై ఈ నెల 15న జరిగే రాష్ట్ర స్థాయి సమావేశాలలో చర్చించి బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకొనే విధంగా నివేదిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో బిఐఆర్‌డిఎస్ సంస్థ కోఆర్డినేటర్ దివాకర్, వెంకటేష్, మదర్ సొసైటీ అధినేత రామారావు, జిల్లా బాలల భద్రత అధికారులు పద్మ, నరసింహులు, చాగలమర్రి, ఆళ్లగడ్డ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిశా యాప్‌పై అవగాహన కల్పించండి : ఎస్ఐ

కొలిమిగుండ్ల : మండలంలోని అన్ని గ్రామాలలో దిశా యాప్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని ఎస్సై రమేష్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలం పరిధిలోని మహిళా పోలీసులతో స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ మహిళా పోలీసులు ప్రజలకు నిత్య అందుబాటులో ఉంటూ కేటాయించిన సచివాలయ పరిధిలలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాల పైన తగిన దృష్టి కేంద్రీకరించి సమాచారం ఇవ్వాలన్నారు. సచివాలయ మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ

అధునాత పద్ధతులు పాటించాలి : ఎడిఎ

ప్రజాశక్తి - పాములపాడు

రైతులు అధునాత పద్ధతుల పాటించి అధిక దిగుబడి పొందాలని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ సూచించారు. మంగళవారం నాడు మద్దూరు, మిట్ట కందాల, కృష్ణానగర్ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఫణీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ రైతులకు పలు సూచనలు చేశారు. భూసార పరీక్షలు నిర్వహించుకొని, రైతులు పంట మార్పిడి చేసుకోవాలన్నారు. తెగుళ్లపై అధికారుల సూచనలు పాటించాలన్నారు. రైతు భరోసా కేంద్రం నుంచి వచ్చే రాయితీలను, ఎరువులను విత్తనాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఆర్‌బికె రిజిస్టరలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ రైతులు పాల్గొన్నారు.

ఆలయాలు మూసివేత

ప్రజాశక్తి - శ్రీశైలం

చంద్రగ్రహణం కారణంగా మంగళవారం నాడు ఆలయాలు మూసివేశారు. శ్రీశైల ఆలయ ద్వారాలు ఉదయం 6.30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు మూసివేశారు. వేకువజామున 3.00 గంటలకు ఆలయద్వారాలు తెరచి ముందుగా మంగళ వాయిద్యాలు, 3.30గంటలకు నుండి సుప్రభాతసేవ, 4.30గంటలకు స్వామి అమ్మవార్ల మహామంగళహారతులు జరిపించబడ్డాయి. మహామంగళహారతి సమయం నుండే భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరిగింది. తదుపరి ఉదయం 6.30గంటలకు ఆలయ ద్వారాలను మూసివేయబడ్డాయి. తిరిగి సాయంత్రం 6.30గంటలకు ఆలయద్వారాలు తెరచిన తరువాత ఆలయశుద్ధి, మంగళ వాయిద్యాలు, సంప్రోక్షణ, ప్రదోషకాల పూజలు నిర్వహించబడ్డాయి. రాత్రి 8.00గంటల నుంచి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. **అహోబిలంలో..** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంను చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం మూసివేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలచార్యులు మాట్లాడుతూ చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు ఆలయం మూసివేస్తామ న్నారు. ఎగువ, దిగువ ఆలయాలతో పాటు నల్లమల అరణ్యంలో వెలసిన నవ నరసింహ ఆలయాలను కూడా మూసివేశామన్నారు. రాత్రి 8 గంటలకు ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం ఉంటుందన్నారు. అలాగే మండలంలోని శ్రీ రామతీర్థం పుట్టాలమ్మ క్షేత్రంతో పాటు తదితర ఆలయాలను చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. **రుద్రవరం :** రుద్రవరంలోని భాస్కర నందీశ్వర ఆలయం, ఆంజనేయస్వామి, సత్యనారాయణ స్వామి, శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయాలను మూసివేశారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయాలను శుద్ధి చేసిన తర్వాత భక్తులను పూజా కార్యక్రమాలకు అనుమతించనున్నట్లు తెలిపారు. **మహానంది :** చంద్రగ్రహణం సందర్భంగా మహానంది క్షేత్రంలోని ఆలయ తలుపులు ఉదయం 7 గంటలకు ఆలయ కార్యనిర్వహణా ధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో మూసివేశారు. **పాణ్యం :** మండలంలోని అన్ని దేవాలయాలు చంద్రగ్రహణం సందర్భంగా మూసివేశారు. **అవుకు :** మండలంలోని పలు ఆలయాలను అర్చకులు మూసి వేశారు.



శ్రీశైలం ఆలయంను మూసివేస్తున్న దృశ్యం



దిగువ అహోబిలం ఆలయంను మూసివేస్తున్న దృశ్యం

ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించండి

- పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వంకిరి రామచంద్రుడు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

విద్యార్థి, యువజన, ప్రజా సమస్యల పరిష్కారానికి గత 15 సంవత్సరాల నుంచి కృషి చేస్తున్న తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి వంకిరి. రామచంద్రుడు కోరారు. మంగళవారం నంద్యాల పట్టణంలో ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. న్యూక్లియస్ జూనియర్ కళాశాల డైరెక్టర్ మురళీధర్ రెడ్డిని, భారతీ విద్యాసంస్థల అధినేత నాగేశ్వరావును, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య తదితరులను ఆయన కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, మోహన్, కిరణ్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను అందజేస్తున్న దృశ్యం

మృతుడి కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే

కొత్తపల్లి : మండలంలోని దుద్యాల గ్రామంలో మృతి చెందిన వైసిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. మంగళవారం దుద్యాల గ్రామంలో మృతుడు కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులు ప్రగాడ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి కార్యకర్త మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటాను అని భరోసా కల్పించారు. మండల వైసీపీ నాయకులు మహ్మద్ రఫీ, నందికొట్కూరు పట్టణ మహిళా నాయకురాలు డాక్టర్ వనజ, రిటైర్డ్ పోలీస్ అధికారి పెరుమాళ్ళ జాన్, పెద్ద గుమ్మడాపురం గ్రామ సర్పంచ్ నక్క విజయకుమార్, ఇస్కాల గ్రామ సర్పంచ్ మౌలాలి, ముడియాల వెంకటరమణ రెడ్డి, జకరయ్య పాల్గొన్నారు.

ఘనంగా టౌన్ ప్లానింగ్ వార్షికోత్సవం

నందికొట్కూరు : పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో టౌన్ ప్లానింగ్ 73వ వార్షికోత్సవంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి. కిషోర్ మాట్లాడారు. టీ పిఓబాల మద్దయ్య, వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీ ప్రవీణ్, నరేష్, హుస్సేన్, సుదర్శన్, శ్రీనాథ్, అశోక్, రమేష్, జ్ఞానేశ్వరి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలి

ప్రజాశక్తి - బనగానపల్లె

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని బహుజన ఐక్య కార్యాచరణ నాయకులు సిద్ధపు పాండురంగయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో కాశయ్యతోటలో బహుజన ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు వస్తేనే బహుజనులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో బహుజనులంతా పోతుల. నాగరాజును శాసనమండలికి పంపే బృహత్తర భాద్యతలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పవన్ కుమార్ యాదవ్, సుబ్రహ్మణ్యం, అఖిల భారత యాదవ సంఘ మండల అధ్యక్షుడు ఎర్రగుడి ఘణమద్దిలేటి యాదవ్, నాయకులు వై.బాలవెంకటేశ్వర్లు యాదవ్, రాంప్రసాద్ యాదవ్, షేక్షావలి, సురేష్, శెట్టిబలిజ సుదాకర్, శివ మాదిగ, సాయి యాదవ్, రాజేష్ గౌడ్, మాదవ ఆచారి, మద్దిలేటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విజన్ బిల్డింగ్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్‌పై శిక్షణ

జూపాడుబంగ్లా: స్థానిక ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం అంబమ్మ ఆధ్వర్యంలో విజన్ బిల్డింగ్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్‌పై నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది.

డీఆర్‌డీఏ వైకేపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.బీ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజన్ బిల్డర్ అనేది భవిష్యత్ మీద కనే కల అన్నారు.

రాబోయే ఐదేళ్లలో మన పొదుపు సంఘాలు, గ్రామైక్య సంఘాలు, మండల సమాఖ్యలు ఏపీ అంశాలపై పని చేయాలని మనం ముందుగానే ఓ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.

భూసేకరణ న్యాయస్థానం ప్రిసైడింగ్ న్యాయమూర్తి
భూసేకరణ, పునరావాసము మరియు పునః పరిష్కరణ అథారిటి,
తిరుపతి రీజియన్, తిరుపతి.
U/O 22, **రూల్ 4** of C.P.C.
సెక్షన్ 64(1) మరియు సెక్షన్ 66 R/W **సెక్షన్ 92:** Act 30 of **2013**
భూసేకరణ, ఒరిజినల్ పిటిషన్ నెం. 71/2019

ఒరిజినల్ పిటిషన్ నెం. 71/2019 నందు 2వ క్లైమెంట్ అయిన సోగరాజు భాగ్యమ్మ W/O లేట్ సోగ రాజు దేవ శిఖామణి 13.01.2019 తేదిన చనిపోయినట్లు జి.పి. గారు భూసేకరణ అధికారి (రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున ఐ.ఏ. నెం. 81/2020 ఈ కోర్టు నందు దాఖలు చేసి, అతని వారసులను C5, C6,C8 & C9 చేర్చమని వారి వివరములను ఈ క్రింది విధముగా ఉందని తెలిపియున్నారు.

1.యస్.రత్నరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 60 సంవత్సరాలు (C5)
2.యస్.మత్తేవ్ జయరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 56 సంవత్సరాలు (C6)
3.యస్.ప్రేమ సులోచనమ్మ D/o లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 50 సంవత్సరాలు (C8)
4.యస్.ఇందిరాని D/O లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 46 సంవత్సరాలు (C9)

పైన తెలిపిన వారు H.No. 49/50A-221, శ్రీరామ్ నగర్, కల్లూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లాలో కాపురము వున్నారని తెలుపుతూ తరువాత 20,06,2022 తేదిన జి.పి. గారు భూసేకరణ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున అమెండెడ్ రిఫరెన్స్ దాఖలు చేసిన తరువాత జడ్జి గారు పై తెలిపిన వారసులను అనగా C5, C6,C8 & C9 కు నోటీసు జారీ చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున 14.11.2022 తేదిన ఉదయం 10.30 గంటలకు ఈ న్యాయస్థానము (అథారిటీ) నందు హాజరై మీకు ఏదైనా అభ్యంతరములున్ననూ తెలుపవలసినదిగా ఆదేశించడ మైనది.

పై తేదీ నందు మీరు హాజరు కాని పక్షములో మీ పరోక్షము నందు చట్ట ప్రకారము తగు నిర్ణయము తీసుకొనబడునని తెలియజేయడమైనది.

ఎ.శ్రీనివాస్, M.Sc.,
భూ సేకరణ అధికారి మరియు
రెవెన్యూ డివిజన్ అధికారి,
నంద్యాల డివిజన్, నంద్యాల జిల్లా.

ఎల్. మధుసుధన్ రెడ్డి, B.Sc.,B.L.,
గవర్నమెంట్ ప్లీడరు
LA R&R అథారిటి, తిరుపతి రీజియన్ తిరుపతి.

భూసేకరణ న్యాయస్థానం ప్రిసైడింగ్ న్యాయమూర్తి
భూసేకరణ, పునరావాసము మరియు పునః పరిష్కరణ అథారిటి,
తిరుపతి రీజియన్, తిరుపతి.
U/O 22, **రూల్ 4** of C.P.C.
సెక్షన్ 64(1) మరియు సెక్షన్ 66 R/W **సెక్షన్ 92:** Act 30 of **2013**
భూసేకరణ, ఒరిజినల్ పిటిషన్ నెం. 74/2019

ఒరిజినల్ పిటిషన్ నెం. 74/2019 నందు 2వ క్లైమెంట్ అయిన సోగ రాజు భాగ్యమ్మ W/o లేట్ సోగరాజు దేవ శిఖామణి 13.01.2019 తేదిన చనిపోయినట్లుగా ఐ.ఏ.నెం. 97/2020 నందు భూసేకరణ అధికారి రెవిన్యూ డివిజనల్ అధికారి / భూసేకరణ అధికారి, నంద్యాల) తెలుపుతూ అతని వారసులను C4 to C10 గా చేర్చమని కోరుతూ వారి వివరములను ఈ క్రింది విధముగా ఉందని తెలిపియున్నారు.

1. యస్. మేరీ D/o లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 65 సంవత్సరాలు
2. యస్. రత్నరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 60 సంవత్సరాలు
3. యస్. మత్తేవ్ జయరాజు S/o లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 56 సంవత్సరాలు
4. యస్. రాజశేఖర్ S/o లేట్ సోగరాజు భాగ్యమ్మ వయసు 53 సంవత్సరాలు
5. యస్. ప్రేమ సులోచనమ్మ D/o లేట్ సొగరాజు భాగ్యమ్మ, వయసు 50 సంవత్సరాలు
6. యస్. ఇందిరాని D/o లేట్ సోగరాజు భాగ్యమ్మ, వయసు 46 సంవత్సరాలు
7. యస్. జయసూర్య రాజు S/O లేట్ సొగరాజు భాగ్యమ్మ వయసు 42 సంవత్సరాలు

పైన తెలిపిన వారు H.No. 49/50A-221, శ్రీరామ్ నగర్, కల్లూరు గ్రామం & మండలం, కర్నూలు జిల్లాలో కాపురము వున్నారని తెలుపుతూ తరువాత 13.07.2022 తేదిన భూసేకరణ అధికారి (రెవిన్యూ డివిజనల్ అధికారి/ భూసేకరణ అధికారి, నంద్యాల) తరపున అమెండెడ్ రిఫరెన్స్ దాఖలు చేస్తూ మిమ్ము C4 to C10 గా చేర్చమని కోరియున్నారు.

కావున 14.11.2022 తేదిన ఉదయం 10.30 గంటలకు ఈ న్యాయస్థానము (అథారిటీ) నందు హాజరై మీకు ఏదైనా అభ్యంతరములున్ననూ తెలుపవలసినదిగా ఆదేశించడ మైనది.

పై తేది నందు మీరు హాజరు కాని పక్షములో మీ పరోక్షము నందు చట్ట ప్రకారము తగు నిర్ణయము తీసుకొనబడునని తెలియజేయడ మైనది.

ఎ.శ్రీనివాస్, M.Sc.,
భూ సేకరణ అధికారి మరియు
రెవెన్యూ డివిజన్ అధికారి,
నంద్యాల డివిజన్, నంద్యాల జిల్లా.

ఎల్. మధుసుధన్ రెడ్డి, B.Sc.,B.L.,
గవర్నమెంట్ ప్లీడరు
LA R&R అథారిటి, తిరుపతి రీజియన్ తిరుపతి.